బِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

**సంపాదకులు:**
సయ్యద్ రసూల్
నియాజ్
**ఉపసంపాదకులు:**
ముహమ్మద్
అక్బర్

# బదర్

తెలుగు వార పత్రిక
Weekly
BADAR
Qadian
Telugu

సంపుటి
4
సంచిక
14
వార్షిక చందా
500/-రూ॥

www.akhbarbadrqadian.in

04 ఏప్రిల్ 2019, 27 రజబ్ 1440, హి.ఖ, 04 షహాదత్ 1398, హి.శ.


### అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనలు మరియు వారి ప్రత్యేక రక్షణకై దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ
وَبَارِكۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ

### పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

وَاَمَّا الَّذِیۡنَ اٰمَنُوۡا
وَعَمِلُوا الصّٰلِحٰتِ
فَیُوَفِّیۡهِمۡ اُجُوۡرَهُمۡ ؕ
وَاللّٰهُ لَا یُحِبُّ الظّٰلِمِیۡنَ ○

"విశ్వసించి సత్కర్మలు చేయువారికి అతడు పరిపూర్ణ ప్రతిఫలమును ప్రసాదించును. దుష్కృతులను అల్లాహ్ ప్రేమించడు. "

**(ఆలే ఇమ్రాన్: 58)**

**విజయం స్థిరత్వముపై ఆధారపడి యుండును. పైగా వారు అల్లాహ్‌ను గుర్తించి, ఎలాంటి కష్టాలకు, ప్రకంపణలకు, పరీక్షలకు భయపడ కుండా ఉండాలి. అప్పుడే వారు తప్పకుండా ప్రవక్తల వలే దైవ సంభాషణల, సంబోధనల వరమునకు అర్హులగుదురు.**

**ఉపదేశము: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

## సత్యత మరియు సహనం:-

కావున అసహనం చూపువారు త్వరగా షైతాన్ ఆధినంలోకి వచ్చెదరు. అందుకే నిష్టాపరునికి అసహనంపై కూడ యుద్ధం చేయవలసి యుండును. బుస్తాన్ (ఒక గ్రంథం పేరు)లో ఒక దైవారాధుని గూర్చి ఈ విధముగా లిఖించిబడింది. అతడు ఎప్పుడు ప్రార్థన చేసినను నీవు తిరస్కరించబడిన వాడవు, శాపగ్రస్తుడవు అని ఆకాశవాణి వినిపించేది. ఒకసారి వారి శిష్యుడొకరికి ఆ ఆకాశవాణి వినిపించెను. అప్పుడు అతడు (శిష్యుడు) ఇకా తీర్మాణించడమైనది. ఇప్పుడు ఆసనాలు వేయడం ఏం ప్రయోజనం చేకూర్చును అని అనెను. ఆ దైవారాధకుడు చాలా సమయం రోధించిచెను. ఆ తరువాత నేను ఈ ఆశ్రయం ను వీడి ఎక్కడికి వెళ్ళగలను? అని విన్నవించుకొనెను. ఒకవేళ శాపగ్రస్తుడ నైననచో శాపగ్రస్తుడనే సరి. నన్ను శాపగ్రస్తుడని అయినా పిలువడం జరుగుతుంది. ఇది కూడ అదృష్టమే. ఈ విషయాలు తన శిష్యుడితో చర్చించు చుండగానే నీవు స్వీకరించబడ్డావు అని పిలుపు నివ్వడం జరిగింది. ఇవన్ని సత్యత మరియు సహనం వలనే సాధ్యమైనవి. ఈ నిబంధన నిష్టాపరునిలో ఉండాలి.

## స్థిరత్వము:-

ఇక్కడ పేర్కొనట్లుగా وَالَّذِیۡنَ جَاهَدُوۡا فِیۡنَا لَنَهۡدِیَنَّهُمۡ سُبُلَنَا (అన్‌కబూత్: 70). అనగా మా మార్గాన్ని పొందడానికి కృషి చేయువారికి మార్గం లభించును. దీని అర్థమేమనగా, ఈ మార్గంలో అవతారపురుషులతో కలసి ప్రయత్నించవలెను. ఒకటి రెండు గంటల తరువాత పారిపోవడం యోధుడి లక్షణం కాదు. ఈ కార్యదీక్షత కొరకు ప్రాణాలు అర్పించుటకు కూడ సిద్ధముగా ఉండాలి. అందుకే నిష్టాపరుని చిహ్నం స్థిరత్వమంటారు. అందుకే اِنَّ الَّذِیۡنَ قَالُوۡا رَبُّنَا اللّٰهُ ثُمَّ اسۡتَقَامُوۡا (హామ్: సజ్దా 31) అని తెలుపడం జరిగింది. అనగా ఎవరైతే మా సంరక్షుడు అల్లాహ్ అని ప్రకటించి స్థిరత్వమును ప్రదర్శించెదరో, అన్నింటి నుండి ముఖమును చాటు చేసుకొని అల్లాహ్‌ను అన్వేషించుదురో భావమేమనగా, విజయం స్థిరత్వముపై ఆధారపడి యుండును. పైగా వారు అల్లాహ్‌ను గుర్తించి, ఎలాంటి కష్టాలకు, ప్రకంపణలకు, పరీక్షలకు భయపడకుండా ఉండాలి. అప్పుడే వారు తప్పకుండా ప్రవక్తల వలే దైవ సంభాషణల, సంబోధనల వరమునకు అర్హులగుదురు.

## దైవ జనులగుటకు కష్టాలను అధిగమించడం తప్పనిసరి:-

అనేకులు మా వద్దకు వస్తారు, ఒక్క ఊదుతో వారు ఆకాశ సింహాసనం వద్దకు చేరుకోవాలని ఆశిస్తుంటారు. ప్రేక్షకులలో చేరాలనుకుంటారు. ఇలాంటి వారు హేళన చేసినవారగుదురు. (అందుకే) వారు ప్రవక్తల జీవన విధానంను అధ్యాయణం చేయాలి. ఒక దైవజనుడి సాన్నిహిత్యం పొందినచో వెంటనే వందల మంది దైవజనులు సిద్ధమవుతారని భావించడం పొరపాటు. ఈ విషయమును గూర్చి అల్లాహ్ ఈ విధముగా తెలిపెను. اَحَسِبَ النَّاسُ اَنۡ یُّتۡرَکُوۡۤا اَنۡ یَّقُوۡلُوۡۤا اٰمَنَّا وَهُمۡ لَا یُفۡتَنُوۡنَ (అన్‌కబూత్: 3) మానవుడు పరీక్షించబడనంత వరకు, చిక్కులలో చిక్కన్నంత వరకు అతడు దైవజనుడు ఏ విధముగా కాగలడు?.

ఒక సందర్భమున ఏర్పాటు చేసిన సమావేశంలో బా యజీద్ రహ్మాహుల్లాహ్ తాలా ఉపన్యసించు చుండిరి. అక్కడ ఒక సిద్ధాంతుడు కూర్చొని యుండెను. వంశ పారంపర్యముగా అతడే కొనసాగుచుండెను. అతడికి బా యజీద్ (రహ్మ) పట్ల ఈర్ష్యం ఉండేది. ఇస్రాయిలీ సంతతిని వదిలి ఇస్మాయిలీ సంతతిని ఎంచుకున్నట్లుగా వంశ పారం పర్యకులను వదిలి క్రొత్తవారిని ఎన్నుకోవడం అల్లాహ్ సాంప్రదాయం. ఎందుకనగా వారు భోగ భాగ్యాలకు అలవాటు పడి సృష్టికర్తను మరచి పోతుంటారు. وَتِلۡكَ الۡاَیَّامُ نُدَاوِلُهَا بَیۡنَ النَّاسِ (ఆలే ఇమ్రాన్:141). ఈ క్రమంలోనే వీరు (రహ్మ) ఒక సాధారణ కుటుంబానికి చెందిన వారనే ఆలోచన ఆ సిద్ధాంతికి కల్గినది. అతనిలో ఏ అద్భుత శక్తి యున్నదని ప్రజలు అతనివైపు ఆకర్షింపబడుచున్నారు, తనవైపు ఒక్కరు కూడ రావడం లేదని అతడు అసూయ చెందసాగెను. అతని ఈ ఆలోచనలన్నియు అల్లాహ్ తాలా హజ్రత్ బాయజీద్ (రహ్మ)కు తెలియపర్చెను. అందుకు వారు (రహ్మ) ఒక కథ రూపంలో ఇలా ఉపన్యసించసాగిరి. ఒకచోట రాత్రివేళ ఒక సమావేశం ఏర్పాటు చేయడమైనది. అచట నీళ్ళు కలసిన కిరసనాయిల్‌తో దీపంను వెలిగించారు. నీళ్ళు మరియు కిరసనాయిల్ రెండు వాదించుకుంటున్నాయి. నీళ్ళు కిరసనాయిల్‌తో నీవు మలినము, దుర్వాసన కల్గిన దానివి, మలినమైనా కూడ నీవు నాపైన తేలియాడుచున్నావు. నేను చాలా శుభ్రమైన దానిని, పరిశుద్ధత కొరకు నన్ను వినియోగిస్తుంటారు. అయినా కూడ నేను క్రిందనే ఉన్నాను, ఇందుకు గల కారణమేమిటి?. అని ప్రశ్నించింది. అప్పుడు ఆ కిరసనాయిల్ నీళ్ళతో నేను అనుభవించిన బాధలను నీవు ఎక్కడ అనుభవించావు?. అందువలనే నేను పైన తేలియాడు భాగ్యమును పొందాను అని సమాధాన మిచ్చింది. చాలాకాలం క్రితం నేను ఏర్పడినాను, నేలలో గోప్యముగా ఉన్నాను. మట్టిలో కలిసాను, దేవుని సంకల్పముతో ఎదగాలని ఆశించాను, కాని ఎదగలేక పోయాను, కోతకు గురి అయ్యాను. ఎన్నో రకాల బాధలను అనుభవించిన తరువాత శుభ్రపర్చ బడ్డాను. గానుగలో నలిగిపోయాను, అప్పుడు కిరసనాయిల్‌గా బయటికి వచ్చాను, మంటను మండిస్తున్నాను. ఇన్ని కష్టాలను అనుభవించిన తరువాత కూడ అగ్రస్థానమును పొందలేక పోవుదునా?.

దైవజనులు బాధలు, కష్టాలను అనుభవించిన తరువాతయే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారు. అంతేగాని ఫలాన వ్యక్తి సాన్నిహిత్యంలో చేరినందున ఎలాంటి కృషి చేయకుండానే ఫలాన వ్యక్తి ఒకేసారి పరిశుద్దుడై సత్యవంతులలో చేరినాడని భావించడం వ్యర్థప్రాయసం. పవిత్ర ఖుర్ఆన్‌ను చదవండి. ప్రవక్తలు ఎదుర్కొన్నటు వంటి కష్టాలు, ప్రకంపణలను ఎదుర్కొనకుండానే దేవుడు మీపట్ల ఎలా సంతృప్తి వ్యక్తపర్చును. కొందరు తట్టుకోలేక ఈ విధముగా కూడ ఆవేదనను వ్యక్తం చేశారు. حَتّٰی یَقُوۡلَ الرَّسُوۡلُ وَالَّذِیۡنَ اٰمَنُوۡا مَعَهٗ مَتٰی نَصۡرُ اللّٰهِ ؕ اَلَاۤ اِنَّ نَصۡرَ اللّٰهِ قَرِیۡبٌ (బఖ్రహ్:215) దైవ దాసులు ఆపదలన్నింటిని ఎదుర్కొంటారు, అందుకే దేవుడు వారిని స్వీకరించెను. **(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 16-17)**


జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

# జుమా ప్రసంగము

నేడు నేను ప్రస్తావించనున్న అనుచరులలో మొదటి పేరు హజ్రత్ ఖాలిద్ బిన్ ఖైస్ గారిది. వీరు ఖజ్‌రజ్‌కు చెందిన బనూ బయాజ తెగకు చెందినవారు. వీరి తండ్రిగారి పేరు ఖైస్ బిన్ మాలిక్. వీరి తల్లి పేరు సల్మా బిన్తె హారిస. వీరి భార్య పేరు ఉమ్మే రబిఅ కాగా వీరికి అబ్దుర్రహ్మాన్ అనే ఒక కుమారుడు ఉన్నాడు. ఇబ్నే ఇస్‌హాఖ్ ప్రకారముగా వీరు రెండవ బైఅత్ అక్బా కార్యక్రమములో 70 మంది అనుచరులతో కలసి పాల్గొనిరి. హజ్రత్ ఖాలిద్ (రజి) బదర్ మరియు ఉహద్ యుద్ధాలలో పాల్గొన్నారు.

ప్రస్తావించనున్న రెండవ అనుచరుని పేరు హజ్రత్ హారిస్ బిన్ ఖజ్‌మా గారిది. వీరు అన్సార్‌కు చెందినవారు. వీరిని అబూ బిషర్ అని కూడ పిలుచుకొందురు. వీరు అన్సార్ వర్గపు ఖజ్‌రుజ్ తెగకు చెందినవారు. బనూ అబ్దుల్‌శంష్ వర్గీయులకు మిత్రపక్షం వారు. హజ్రత్ హారిస్ బిన్ ఖజమా బదర్ మరియు ఉహద్, ఖందఖ్‌లతో పాటు ఇతర అన్ని యుద్ధాలలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలసి పాల్గొన్నారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ హారిస బిన్ ఖజామా మరియు హజ్రత్ అయాస్ బిన్ బుఖైర్‌ల మధ్య సోధర బాంధవ్యమును నెలకొల్పిరి.

హజ్రత్ హారిస బిన్ నుఉమాన్ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సమీపం నుండి వెళ్ళుచుండిరి. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్ద జిబ్రాహీల్ కూర్చొని యుండిరి. హుజూర్ (స) జిబ్రాహీల్‌తో మెల్ల మెల్లగా ముచ్చటించు చుండిరి. హారిస (రజి) హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంకు సలాంలు తెలుపలేదు. అందుకు అతడు ఎందుకు సలాంలు తెలుపలేదు? అని జిబ్రాహీల్ అలైహిస్సలాం ప్రశ్నించెను. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ హారిస(రజి)ను నీ నావద్ద నుండి వెళ్ళుచున్నప్పుడు ఎందుకు సలాం చేయలేదు? అని అడిగిరి. అప్పుడు వారు (రజి) నేను మీ వద్ద ఒక వ్యక్తి కూర్చొని ఉండడంను చూశాను. మీరు వారితో చాలా మెల్లమెల్లగా మాట్లాడుచుండిరి. మీ సంభాషణలలో ఆటంకం కల్గించకూడదని నేను భావించాను.

నమాజుల తర్వాత నేను ఒక పరోక్ష అంత్యక్రియ ప్రార్థన కూడ చదివింతును. ఇది గౌ॥ మర్యమ్ సిద్ధీఖ దున్యాపూర్, పాకిస్తాన్ గారిది. వీరు లయీఖ్ అహ్మద్ ముష్తాఖ్ ముబల్లిఘ్ ఇంచార్జి సురినామే,దక్షిణ అమెరికా గారి తల్లి గారు కాగా, షేఖ్ ముజఫ్ఫర్ అహ్మద్ గారి సతీమణి. 1 ఫిబ్రవరి తేదీన 74 సం॥ల వయసులో వీరు మృతి చెందిరి. انالله وانا اليه راجعون

**సయ్యద్నా అమీరుల్ మొమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 15 ఫిబ్రవరి 2019 ( 15 తబ్‌లీఘ్ 1398 హి.ష) తేదీన బైతుల్ ఫుతుహ్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ
أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔
اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔
صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

నేడు నేను ప్రస్తావించనున్న అనుచరులలో మొదటి పేరు హజ్రత్ ఖాలిద్ బిన్ ఖైస్ గారిది. వీరు ఖజ్‌రజ్‌కు చెందిన బనూ బయాజ తెగకు చెందినవారు. వీరి తండ్రిగారి పేరు ఖైస్ బిన్ మాలిక్. వీరి తల్లి పేరు సల్మా బిన్తె హారిస. వీరి భార్య పేరు ఉమ్మే రబిఅ కాగా వీరికి అబ్దుర్రహ్మాన్ అనే ఒక కుమారుడు ఉన్నాడు. ఇబ్నే ఇస్‌హాఖ్ ప్రకారముగా వీరు రెండవ బైఅత్ అక్బా కార్యక్రమములో 70 మంది అనుచరులతో కలసి పాల్గొనిరి. హజ్రత్ ఖాలిద్ (రజి) బదర్ మరియు ఉహద్ యుద్ధాలలో పాల్గొన్నారు. (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 449–450, ఖాలిద్ బిన్ ఖైస్ (రజి) ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990).

ప్రస్తావించనున్న రెండవ అనుచరుని పేరు హజ్రత్ హారిస్ బిన్ ఖజ్‌మా గారిది. వీరు అన్సార్‌కు చెందినవారు. వీరిని అబూ బిషర్ అని కూడ పిలుచుకొందురు. వీరు అన్సార్ వర్గపు ఖజ్‌రుజ్ తెగకు చెందినవారు. బనూ అబ్దుల్‌శంష్ వర్గీయులకు మిత్రపక్షం వారు. హజ్రత్ హారిస్ బిన్ ఖజమా బదర్ మరియు ఉహద్, ఖందఖ్‌లతో పాటు ఇతర అన్ని యుద్ధాలలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలసి పాల్గొన్నారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ హారిస బిన్ ఖజామా మరియు హజ్రత్ అయాస్ బిన్ బుఖైర్‌ల మధ్య సోధర బాంధవ్యమును నెలకొల్పిరి. చరిత్రలో ఒక సంఘటనను ఈ విధముగా బధ్రపర్చడం జరిగింది. తబూక్ యుద్ధ సమయంలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒంటె తప్పిపోయినప్పుడు కొందరు దాంబికులు వారి ఒంటెను గూర్చియే వారికి సరిగా తెలియదు, అలాంటప్పుడు ఆకాశ వాణులను గూర్చి వారు ఎలా తెలుస్తుందని ఆరోపణలు చేయగా, ఈ విషయం ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు తెలియగా హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్ నాకు తెలిపిన విషయాలను గూర్చియే నాకు అవగాహన గలదని సమాధానమిచ్చిరి. ఆపై నా ఒంటె ఎక్కడ ఉన్నదో కూడ అల్లాహ్‌తాలా నాకు తెల్పినాడని, అది ఫలాన లోయలో ఉన్నదని అటువైపు సంజ్ఞ చేసిరి. ఈ విషయంను గూర్చి గతంలో ఒక అనుచరుని ప్రస్తావనలో కూడ ప్రస్తావించడం జరిగింది. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సూచన మేరకు ఆ ఒంటెను తీసుకవచ్చిన వారిలో హజ్రత్ హారిస్ బిన్ ఖజామా కూడ ఉండిరి. వీరు హిజ్రి 40వ సంవత్సరములో హజ్రత్ అలీ ఖిలాఫత్ కాలంలో 67 సంవత్సరాల వయస్సులో మదీనాలో మృతి చెందినారు. (ఉసదుల్ ఘాబా సంపుటి 1, పుట 602–603, అల్ హారిస్ బిన్ ఖజామా (రజి) ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2003) ( అసాబ సంపుటి 1, పుట 666, అల్ హారిస్ బిన్ ఖజ్‌రజ్(రజి) ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1995)

ప్రస్తావించబడుచున్న మరో అనుచరుని పేరు హజ్రత్ ఖునైస్ బిన్ ఉజాఫా గారిది. వీరిని అబూ ఉజాఫా అని కూడ పిలుచుకుంటారు. హజ్రత్ ఖునైస్ గారి తల్లి పేరు జయిూఫా బిన్తె హిజ్‌యమ్. వీరు బనీ సహిమ్ బిన్ అమ్రూ తెగకు చెందినవారు. ఇది కూడ ఒక తెగ పేరు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం దారే అర్ఖమ్‌ను ఏర్పాటు చేయుటకు ముందే వీరు ఇస్లాంను స్వీకరించారు. హజ్రత్ ఖునైస్ హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ హుజాఫాకు సోదరులు. హజ్రత్ ఖునైస్‌ను రెండవ సారి ఎబిసీనియా వైపు ప్రస్థానం చేసిన ముసల్మానులలో ఒకరిగా చెప్పుకుంటారు. హజ్రత్ ఖునైస్ (రజి) మొదట ప్రస్థానం చేసినవారిలో కూడ ఉన్నారు. హజ్రత్ ఖునైస్ (రజి) మదీనా ప్రస్థానం చేసినప్పుడు హజ్రత్ రిఫాఅ బిన్ అబ్దుల్ మున్జిర్ గృహములో బస చేసిరి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఖునైస్ (రజి) మరియు అబూ అబస్ బిన్ జబర్ (రజి)ల మధ్య సోధర బాంధవ్యమును నెలకొల్పినారు. హజ్రత్ ఖునైస్ (రజి) బదర్ యుద్ధములో పాల్గొన్నారు. ఉమ్ముల్ మోమినీన్ హజ్రత్ హఫ్సా (రజి) ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను వివాహం చేసుకొనక ముందు హజ్రత్ ఖునైస్ (రజి) వివాహ బంధంలో ఉండిరి. అనగా వారివురికి విహాహం జరిగింది. (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 300, ఖునైస్ బిన్ ముజాఫా (రజి) ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990) (ఉసదుల్ ఘాబా సంపుటి 2, పుట 188, ఖునైస్ బిన్ హుజాఫా (రజి) ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2003)

సీరత్ ఖాతమున్నబియ్యీన్‌లో ఈ అంశంను గూర్చి ఈ విధముగా విపులీకరించి లిఖించబడింది. హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ (రజి) గారికి హఫ్సా పేరుగల ఒక కుమార్తె ఉండెను. వీఅరి వివాహం ఒక వినమ్రత గల అనుచరుడైన హజ్రత్ ఖునైస్ బిన్ హుజాఫా గారితో జరిగినది. ఈ అనుచరుడు బదర్ యుద్ధంలో పాల్గొనిరి. కాని బదర్ నుండి వీరు మదీనాకు తిరిగి వచ్చిన తరువాత అకస్మాత్తుగా అనారోగ్యమునకు గురి అయినారు. ఆ అనారోగ్యము నుండి స్వస్థత పొందకముందే వారు మృతి చెందినారు. హజ్రత్ ఉమర్ (రజి)కు తన కుమార్తె హఫ్సాకు మరల వివాహం చేయాలనే ఆందోళన పెరుగసాగెను. అప్పటికి హజ్రత్ హఫ్సా (రజి) కేవలం 20 సంవత్సరాలకు మాత్రమే పైబడి యుండిరి. కొన్ని రోజుల తరువాత హజ్రత్ ఉమర్ (రజి) హజ్రత్ ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్ (రజి)ను కలసి ఎంతో నిరాడంబరముగా మా కుమార్తె హఫ్సా వితంతువుగా ఉన్నది. ఒకవేళ నీకు ఇష్టమైనచో వివాహం చేసుకొనుమని విన్నవించుకోవడం జరిగింది. కాని హజ్రత్ ఉస్మాన్ ఆ విషయంను దాటవేసిరి. ఆ తరువాత హజ్రత్ ఉమర్ (రజి) హజ్రత్ అబూబకర్ (రజి)ను కలసి వివాహ ప్రస్తావన చేస్తూ, తన కుమార్తెను వివాహమాడమని విన్నవించుకోగా వారు మౌనంను పాటించిరి. ఎలాంటి బదులు ఇవ్వకుండిరి. అందుకు హజ్రత్ ఉమర్ (రజి)కు చాలా చింతన కల్గింది, బాధ వేసింది.

వారు ఈ దు:ఖముతోనే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకొని జరిగినదంతయు వివరించి చెప్పిరి. ఆ తరువాత ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. ఓ ఉమర్! నీవు బాధపడకుము. ఒకవేళ అల్లాహ్ కోరుకున్నచో హఫ్సాకు హజ్రత్ ఉస్మాన్ (రజి) మరియు అబూబకర్(రజి) కన్న మంచి వరుడు భర్తగా లభించును. అదే విధముగా హజ్రత్ ఉస్మాన్ (రజి)కు హజ్రత్ హఫ్సా(రజి)కన్న మంచి వధువు భార్యగా లభించును అని ధైర్యము నిచ్చిరి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెల్పుటకు గల కారణమేమనగా, హుజూర్ (స) హజ్రత్ హఫ్సాను వివాహం చేసుకోవాలని, మరియు తమ కుమార్తె హజ్రత్ ఉమ్మే కుల్సూమ్‌ను హజ్రత్ ఉస్మాన్ (రజి)కు ఇచ్చి వివాహం చేయాలని నిచ్ఛయించుకొనిరి. ఈ విషయమును గూర్చి హజ్రత్ అబూబకర్ (రజి) మరియు హజ్రత్ ఉస్మాన్ (రజి)లకు కూడ తెలియును. వారివురికి కూడ తెలుపడం జరిగింది. అందుకే వారివురు హజ్రత్ ఉమర్ (రజి) విన్నపంను దాటివేసిరి. కొంత కాలం తరువాత ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ కుమార్తె ఉమ్మే కుల్సూమ్ వివాహం హజ్రత్ ఉస్మాన్ (రజి) గారితో జరిపించినారు. ఆ తరువాత హజ్రత్ హఫ్సాను వివాహం చేసుకొను విషయంను హజ్రత్ ఉమర్ (రజి)కు తెలియపర్చిరి. ఇంతకు మించి హజ్రత్ ఉమర్ (రజి)కు ఏమి కావాలి?. అందుకే వెంటనే సంతోషంతో ఈ వివాహానికి అంగీకారమును తెల్పిరి. హిజ్రి 3వ సంవత్సరము షఅ్‌బాన్ మాసంలో హజ్రత్ హఫ్సా(రజి) వివాహం ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో జరిగింది. ఫలితముగా వారు ప్రవక్త సతీమణులలో చేరినారు.

ఈ వివాహం జరిగిన తరువాత హజ్రత్ అబూబకర్ (రజి) హజ్రత్ ఉమర్(రజి)తో " నా ప్రవర్తన వలన బహుశా నీ మనస్సుకు చాలా గాయపడి యుండవచ్చును. మనస్సులో ఆవేదన కల్గి యుండవచ్చు. దు:ఖము కూడ వచ్చి యుండవచ్చును. వాస్తవమేమనగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హఫ్సాను వివాహం చేసుకోవాలని నిశ్చయించుకున్న విషయం మాకు తెల్పినారు. కావున రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుమతి లేకుండా వారి నిశ్చయమును బయట పెట్టడం సబబు కాదు, కావున మేము మౌనం పాటించాము. ఒకవేళ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా నిశ్చయించుకోలేక పోయినచో ఎంతో సంతోషంతో మేము హఫ్సాను వివాహం చేసుకునేవారము" అని వాస్తవాన్ని తెలియపర్చిరి.

హజ్రత్ హఫ్సా (రజి) ప్రత్యేకత ఏమిటనగా, వీరు హజ్రత్ ఉమర్ (రజి) గారి కుమార్తె. హజ్రత్ అబూబకర్ (రజి) తరువాత అనుచరులందరిలో ఉన్నత స్థాయిని కల్గినవారు. పైగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నియామకులలో వీరు కూడ ఒకరు. అందుకే పరస్పర సంబంధాలను మిక్కిలి పటిష్టం చేసుకొనుటకై, హజ్రత్ ఖునైస్ బిన్ హుజాఫా మరణం వలన హజ్రత్ ఉమర్ (రజి)కు మరియు హజ్రత్ హఫ్సా (రజి)కు కల్గిన బాధల నుండి ఉపశమనం కల్పించుటకు హజ్రత్ హఫ్సాను వివాహం చేసుకోవాలని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నిర్ణయించుకొనిరి. (సీరత్ ఖాతమున్న బీయ్యీన్ పుట 477-478, మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ)

మరొక కథనము ప్రకారం హజ్రత్ ఖునైస్ బిన్ హుజాఫా (రజి) ఉహద్ యుద్ధంలో గాయపడిరి. ఆ గాయాల వలనే కొంత కాలం తరువాత వారు (రజి) మదీనాలో మృతి చెందినారు. హుజూర్ సల్లల్లాహు అలైహి వ సల్లం వారి జనాజ నమాజ్‌ను చదువించి, జన్నతుల్ బఖీలో హజ్రత్ ఉస్మాన్ బిన్ మజ్‌ఊన్ (రజి) ప్రక్కన సమాధి చేసిరి. (అల్ ఇస్తియాబ్ సంపుటి 2, పుట 452, ఖునైస్ బిన్ హుజైఫా (రజి) ప్రచురణ దారుల్ జీల్ బెహరూత్ 1992), (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 300, ఖునైస్ బిన్ హుజైఫా (రజి) ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహరూత్ 1990).

ప్రస్తావించబడుచున్న మరొక అనుచరుని పేరు హజ్రత్ హారిస బిన్ నుహ్‌మాన్ (రజి). వీరిని అబూ అబ్దుల్లాహ్ అని కూడ పిలుచుకుంటారు. హజ్రత్ హారిస బిన్ నుహ్‌మాన్ (రజి) అన్సార్‌కు చెందిన అనుచరులలో ఒకరు. వీరు ఖజ్‌రజ్‌కు చెందిన బనూ నజ్జార్‌తెగకు చెందిన వారు. వీరు బదర్, ఉహద్, ఖందఖ్‌లతో పాటు ఇతర అన్ని యుద్ధాలలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలసి పాల్గొనిరి. వీరు ప్రముఖులైన అనుచరులలో లెక్కింపబడేవారు. హజ్రత్ హారిస (రజి) తల్లిగారి పేరు జఅద బిన్త్ ఉబైదహ్, హజ్రత్ హారిస బిన్ నుహ్‌మాన్ (రజి)కు అబ్దుల్లాహ్, అబ్దుర్రహ్మాన్, సౌదఅ, ఉమ్రాఅ మరియు ఉమ్మే హిష్షామ్ అనే కుమారులు, కుమార్తెలు గలరు. ఈ పిల్లలందరు ఉమ్మే ఖాలిదా ద్వారా జన్మించారు. వీరే గాకా వీరికి బనూ అబ్దుల్లాహ్ బిన్ ఘత్ఫాన్ తెగకు చెందిన భార్యతో ఉమ్మే కుల్సూమ్, మరియు జుందూ తెగకు చెందిన భార్య ద్వారా అమతుల్లాహ్ అనే కుమార్తెలు కూడ గలరు.

మరొక కథనములో ఇలా గలదు. హజ్రత్ ఇబ్నే అబ్బాస్ (రజి) ఇలా ఉల్లేఖించిరి. ఒకసారి హజ్రత్ హారిస బిన్ నుహ్‌మాన్ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సమీపం నుండి వెళ్ళుచుండిరి. హుజూర్ (స) సన్నిధిలో జిబ్రాహీల్ (అ) కూర్చొని యుండిరి. మరొక కథనము కూడ గలదు. అది చాలా సంక్షిప్తముగా యున్నది. అందులో ఇలా గలదు. వారు (రజి) అక్కడి నుండి వెళ్ళుచుండిరి. వెళ్ళుచూ, వెళ్ళుచూ అస్సలాము అలైకుం అని తెలిపెను. అందుకు జిబ్రాహీల్ (అ) వ అలైకుం అస్సలాం అని సమాధానమిచ్చిరి. కాని ఇక్కడ పేర్కొనబడుచున్న వివరణాత్మక కథనములో ఈ విధముగా గలదు. హజ్రత్ అబ్నే అబ్బాస్ ఈ విధముగా ఉల్లేఖించారు. హజ్రత్ హారిస బిన్ నుఉమాన్ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సమీపం నుండి వెళ్ళుచుండిరి. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్ద జిబ్రాహీల్ కూర్చొని యుండిరి. హుజూర్ (స) జిబ్రాహీల్‌తో మెల్ల మెల్లగా ముచ్చటించు చుండిరి. హారిస (రజి) హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంకు సలాంలు తెలుపలేదు. అందుకు అతడు ఎందుకు సలాంలు తెలుపలేదు? అని జిబ్రాహీల్ అలైహిస్సలాం ప్రశ్నించెను. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ హారిస(రజి)ను నీ నావద్ద నుండి వెళ్ళుచున్నప్పుడు ఎందుకు సలాం చేయలేదు? అని అడిగిరి. అప్పుడు వారు (రజి) నేను మీ వద్ద ఒక వ్యక్తి కూర్చొని ఉండడంను చూశాను. మీరు వారితో చాలా మెల్లమెల్లగా మాట్లాడుచుండిరి. మీ సంభాషణలలో ఆటంకం కల్గించకూడదని నేను భావించాను. అనగా సలాం చేసి మీ శ్రద్ధను మళ్ళించాలని నేను భావించలేదు. అందుకు మరల ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి(రజి)తో నీవు నిజముగా నా వద్ద కూర్చొనియున్న వ్యక్తిని చూశావా? అని అడిగిరి. అందుకు వారు (రజి) అవును. నేను చూశానని సమాధానమిచ్చిరి. అప్పుడు హుజూర్ (స) ఇట్లనిరి. అతడు జిబ్రాహీల్ అలైహిస్సలాం, ఒకవేళ అతడు సలాం చేసినచో నేను అతని సలాంకు తప్పకుండా సమాధానమిచ్చె వాడినని కూడ తెల్పినట్లు తెలిపెను. మరల జిబ్రాహీల్ నీ గూర్చి ఇట్లనిరి. ఇతడు 80 మందిలో ఒకరు. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం మరల ఇట్లనిరి. 80 మందిలో ఒకరు అనగా అర్థమేమిటని నేను జిబ్రాహీల్‌ను అడిగి తెలుసుకొనగా, హునైన్ యుద్ధంలో మీతో పాటు స్థిరముగా యుండి పోరాడిన 80 మందిలో వీరు ఒకరు అని సమాధానమిచ్చిరి. స్వర్గంలో వీరి సంపద, వీరి వారసుల సంపదకు అల్లాహ్ బాధ్యత తీసుకొని యున్నాడు. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ విధముగా హారిస(రజి)కు అన్ని వివరించినారు.

హజ్రత్ ఆయిషా (రజి) ఇట్లు ఉల్లేఖించిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి(రజి) చాలా గౌరవించేవారు, అభిమానించేవారు. వీరిని గూర్చి మరొక కథనము కూడ గలదు. హజ్రత్ ఆయిషా (రజి) ఇలా ఉల్లేఖించిరి. వీరు (రజి) తమ తల్లిపట్ల చాలా ఉత్తమముగా వ్యవహరించేవారు. ఇలాంటి సత్కార్యములు మీరందరు చేయాలని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సూచించిరి.

హజ్రత్ హారిస బిన్ నుఉమాన్ (రజి) వృద్ధాప్యంలో అంధులైనారు. వారి చూపు మందగించినది. కన్నులు మూసుకపోయేవి. అందుకు వారు తమ గదిలో నమాజ్ సల్పు ప్రదేశం నుండి ఇంటి ద్వారము వరకు ఒక త్రాడును కట్టుకొనిరి. ఆపై తమ సమీపంలో ఒక బుట్టలో ఖర్జూర పండ్లు నిలువ చేసుకునేవారు. ఎప్పుడైన ఎవరైన నిస్సహాయులు వచ్చి, యాచించు వారు వచ్చి సలాం చేసినచో లేదా మర్యాద పూర్వకముగా ఎవరైన పలుకరించుటకు వచ్చినచో వారు నిస్సహాయులని భావించినచో వారు ఆ త్రాడు సహాయంతో తన నమాజ్ ప్రాంతం నుండి తలుపు వద్దకు వెళ్ళి వారికి ఖర్జూర పండ్లు ఇచ్చేవారు. వారి (రజి) కుటుంబ సభ్యులు వారి (రజి)తో మీకు సరిగా కనిపించదు, మీరెందుకు ఇబ్బంది పడుతారు, మీ వైపు నుండి మేము ఈ సేవ చేయుదుము కదా!, మేము చేస్తాము అని విన్నవించుకోగా, నిస్సహాయులకు సహాయం చేసినచో దుర్మరణం చెందరని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పుచుండగా నేను విన్నానని సమాధాన మిచ్చేవారు. మరొక కథనము ప్రకారం మదీనాలో హజ్రత్ హారిస బిన్ నుఉమాన్ గృహము రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గృహాలకు సమీపంలో ఉన్నట్లు పేర్కొనడం జరిగింది. చాలా ఇండ్లు ఉన్నాయి, ఆస్థికూడ చాలా అధికముగానే ఉన్నది. అవసరం వచ్చిన ప్రతిసారి హజ్రత్ హారిస (రజి) తమ గృహాలను ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సేవలో సమర్పించేవారు. (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 371-372, హారిస బిన్ నుఉమాన్ (రజి) ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహరూత్ 1990), (ఉసదుల్ ఘాబా సంపుటి 1, పుట 655-656 హారిస బిన్ నుఉమాన్ (రజి) ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహరూత్ 2003). అనగా పూర్తిగా లేదా వివాహ సమయంలో, ఇతర అవసరాల పరంగా, అతిథులు బస చేయుటకు కావలసిన సమయంలో ఇచ్చేవారు, లేదా పూర్తిగా అంకితం చేసేవారు.

హజ్రత్ అలీ రజియల్లాహు అనుహు వివాహం హజ్రత్ ఫాతిమా రజియల్లాహ్ అనుహాతో నిశ్చయించినప్పుడు నీ కోసం ఒక ప్రత్యేకమైన గృహమును ఏర్పాటు చేసుకొనుమని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అలీ (రజి)కు సూచించిరి. ఫలితముగా హజ్రత్ అలీ (రజి) ఒక ఇంటిని అద్దెకు తీసుకొని, హజ్రత్ ఫాతిమా (రజి)ను వివాహం చేసుకొని తీసుకవెళ్ళిరి. ఆ తరువాత ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఫాతిమా (రజి)తో మీరు నాకు సమీపంలో నివాసముండ గలరని, మా సమీపంలో ఇంటిని అద్దెకు తీసుకొమ్మని సూచించగా, హజ్రత్ ఫాతిమా (రజి) ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను మీరు హారిస బిన్ నుఉమాన్‌ను వారి నివాసమును మరో గృహమునకు మార్చుకొని ప్రస్తుతం వారు నివాసముంటున్న గృహాన్ని మా కొరకు ఇవ్వమని తెలుపండి అని వేడుకొనిరి. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం "హారిస మనకోసం ఎన్నో సార్లు తన నివాసంను మార్చుకున్నారు, మన గృహానికి సమీపంలోఉన్న వారి గృహాలను మనకు అప్పగించి యున్నారు, కావున మరల నేను వారిని మరో చోటుకు నివాసం మార్చుకొమ్మని సూచించుటకు నాకు మోహమాటం వేయుచున్నది" అని సమాధానమిచ్చిరి. కాని ఈ విషయము తెలుసుకున్న హారిస(రజి) వెంటనె తమ గృహమును ఖాళీ చేసి మరొకచోటుకు మకాం మార్చిరి. ఆ తరువాత నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిదికి చేరుకొని ఇట్లు వేడుకొనిరి. ఓ రసూలుల్లాహ్! మీరు హజ్రత్ ఫాతిమా(రజి) తమ సమీపంనకు మకాం మార్చమని కోరినట్లు నాకు తెలిసినది. కావున ఇది నా గృహము, బనూ నజ్జార్ గృహసముదాయాలకు చెందిన వాటిలో చాలా సమీపమైన గృహము ఇది. నేను నా సంపద అల్లాహ్ మరియు అతని ప్రవక్తకు ఎల్లప్పుడు అంకితమే. ఓ రసూలుల్లాహ్! మీరు ఆశించిన ఏ సంపదనైన నా నుండి మీరు పొందవచ్చును. మీరు నా కోసం విడిచి పెట్టిన సంపదయే నాకు అత్యంత ప్రీతికరమైనదగునని విన్నవించుకొనిరి. అప్పుడు నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం నీవు నిజాన్ని తెల్పినావని హజ్రత్ హారస (రజి) ని కొనియాడుచూ, అల్లాహ్ తాలా నీపై శుభములు కురిపించును గాకా! అని ఆశీర్వదించిరి. ఆ తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఫాతిమా (రజి)ను హజ్రత్ హారస

(రజి) గృహమునకు మకాంను మార్పించినారు. (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 8, పుట 18–19 ఫాతిమా(రజి) బిన్త్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990)

ఈ విషయమును గూర్చి కొంత వివరణను హ్రజత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ (రజి) సీరత్ ఖాతమున్నబీయ్యీన్‌లో ఈ విధముగా ప్రస్తావించి నారు. హ్రజత్ అలీ (రజి) వివాహంనకు ముందు వరకు బహుశా ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం గృహాలలో ఏదోఒక గదిలో నివాసం ఉండేవారు. కాని వివాహం తరువాత భార్యభర్తలు వైవాహిక జీవనంను కొనసాగించుటకు వారికి ఒక ప్రత్యేక గృహము అవసరముండును. ఆ క్రమంలోనే ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం హ్రజత్ అలీ(రజి)కి ఇకపై మీరు భార్యభర్తలు వేరుగా కాపురం చేయుటకు ఒక గృహాన్ని చూసుకోగలరని సలహా ఇచ్చిరి. అప్పుడు హ్రజత్ అలీ (రజి) తాత్కాలికముగా ఒక గృహాన్ని ఏర్పాటు చేసుకొనిరి. ఆ గృహములోనే హ్రజత్ ఫాతిమా (రజి) కూడ కాపురం చేయుచుండిరి. వివాహ అనంతరం అప్పగింతల రోజున స్వయముగా ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి గృహానికి వెళ్ళి ఒక చెంబులో నీటిని తెప్పించి ఆ నీటిపై దుఆ చేసిరి. ఆ తరువాత ఆ నీటిని హ్రజత్ ఫాతిమా (రజి) మరియు హ్రజత్ అలీ(రజి)పై అల్లాహుమ్మా బారిక్ ఫి హిమా వ బారిక్ అలైహిమా వ బారిక్ లహుమా నస్‌లహుమా అని చదువుచూ చల్లినారు. అనగా ఓ అల్లాహ్!. నీవు ఈ ఇరువురి వైవాహిక జీవితంలో శుభములను చేకూర్చుము, ఇతరులతో కొనసాగు వారి అనుబంధములో కూడ శుభములను చేకూర్చుము, వీరి సంతానంలో కూడ శుభములు చేకూర్చుము. అనగా స్వీయ అనుబంధములు, బంధువు మిత్రుల అనుబంధములు, సమాజంలో కొనసాగు అనుబంధములు అన్నింటిలో వీరికి శుభములు కల్పించుమని దుఆ చేసిరి. వారి సంతానానికి కూడ శుభములు చేకూర్చమని దుఆ చేసినారు. ఆ తరువాత హుజూర్ (స) ఆ నూతన దంపతులను అక్కడే వదిలి తిరిగి తమ ఇంటికి చేరుకొనిరి. ఆ తరువాత ఒక రోజు ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం హ్రజత్ ఫాతిమా (రజి) ఇంటికి వెళ్ళగా హ్రజత్ ఫాతిమా (రజి) ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో హ్రజత్ హారిస బిన్ నుఉమాన్ (రజి) కు చాలా గృహాలు ఉన్నాయి, కావున వాటిలో ఒక గృహాన్ని మా కొరకు అడుగమని విన్నవించు కొనిరి. అప్పుడు ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం హ్రజత్ ఫాతిమా (రజి)తో వారు మన కొరకు చాలా గృహాలను ఇచ్చినారు. ఇలాంటి పరిస్థితులలో నేను వారిని మరో గృహాన్ని అడుగడం నాకే సరిగా అనిపించడం లేదని తెల్పిరి. ఈ విషయం ఏ విధముగా హ్రజత్ హారిస (రజి) కు తెలియగా వారు వెంటనే పరుగెత్తుకుంటూ వచ్చి ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ఇట్లు వేడుకొనిరి. ఓ రసూలుల్లాహ్! నా సంపదంతయు మీ కొరకు అంకితం. దేవుని ప్రమాణం! నా వద్ద ఉండడం కన్న మీరు స్వీకరించనప్పుడే నాకు అధిక ఆనందము కల్గుతుంది. ఆ తరువాత ఆ వినమ్రులైన అనుచరుడు తన గృహమును ఖాళి చేసి హుజూర్ (స)కు అప్పగించినారు. హ్రజత్ ఫాతిమా (రజి) మరియు హ్రజత్ అలీ (రజి) ఇరువురు ఆ గృహములో కాపురం ప్రారంభించిరి. (సేకరణ: సీరత్ ఖాతమున్నబీయ్యీన్ పుట 456, హ్రజత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ).

హ్రజత్ ఆయిషా (రజి) ఇలా ఉల్లేఖించిరి. హునైన్ యుద్ధ సమయంలో ఈ రోజు రాత్రి ఎవరు మేలుకువగా ఉంటారు? అని ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులను ప్రశ్నించగా, హ్రజత్ హారస బిన్ నుఉమాన్ (రజి) నెమ్మది నెమ్మదిగా లేచి నిలబడిరి. హ్రజత్ హారస బిన్ నుఉమాన్ (రజి) ఏ విషయంలో కూడ తొందరపడేవారు. వీరు ఇంత నెమ్మదిగా లేచి నిలబడినందున అనుచరులు ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో సిగ్గు అనేది వీరి(రజి)ని చెడగొట్టిందని తెల్పిరి. ఆ సమయంలో త్వరగా లేచి నిలబడాలి. అందుకు ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం సిగ్గు వీరిని చెడగొట్టినదని అనకుము, సిగ్గు హారసను చక్కదిద్దినదని తెల్పినచో బాగుండునని అనుచరులకు సమాధానమిచ్చిరి. (అల్ మున్తకి మిన్ కితాబి ముకారిముల్ ఇక్లాఖ్ లిల్ ఖరాయితి పుట 68, బాబ్ ఫజీలతుల్ అహయా వ జిసీమ్ ఖత్రా హదీఃస్ 127, ప్రచురణ దారుల్ ఫికర్ దమిష్క్ 1988) హ్రజత్ హారస బిన్ నుఉమాన్ హ్రజత్ అమీర్ ముఆవియా కాలంలో మృతి చెందినారు. (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 372, హారస బిన్ నుఉమాన్ (రజి) ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990).

ప్రస్తావించబడుచున్న మరొక అనుచరులు హ్రజత్ బషీర్ బిన్ సఅద్ గారు. వీరిని అబూ నుఉమాన్ అని కూడ పిలిచెదరు. వీరి తండ్రి గారి పేరు సఅద్ బిన్ సఅలబ, వీరు హ్రజత్ సిమాక్ బిన్ సఅదకు సోదరులు. వీరు ఖజ్‌రజ్ తెగకు చెందినవారు. (అల్ ఇస్తియాబ్ సంపుటి 1, పుట 172, బషీర్ బిన్ సఅద్ (రజి) ప్రచురణ దారుల్ జీల్ బెహ్రఊత్ 1992).

వారి తల్లి పేరు ఉనైస బిన్త్ ఖలీఫా, వీరి భార్య పేరు అమ్రూ బిన్త్ రవాహా. హ్రజత్ బషీర్ బిన్ సఅద్ మూర్ఖత్వపు కాలంలోనే చదవడం, వ్రాయడం నేర్చుకున్నారు. ఆ కాలంలో అరబ్ దేశంలో చాలా తక్కువ మంది ప్రజలు చదవడం వ్రాయడం నేర్చుకున్నారు. వీరు బైఅత్ అక్బా సానియాలో 70 మంది అన్సారులతో కలసి పాల్గొన్నారు. వీరు బదర్, ఉహద్ మరియు ఖందఖ్ యుద్ధాలతో పాటు ఇతర అన్ని యుద్ధాలలో ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలసి పాల్గొనిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హిజ్రి7వ సంవత్సరము షహబాన్ మాసంలో హ్రజత్ బషీర్ బిన్ సఅద ఆధ్వర్యములో 30 మందితో కూడిన ఒక సైన్యాన్ని ఫదక్‌లో గల బనీ ముర్రావైపు పంపినారు. వారితో చాలా భయంకరమైన యుద్ధం జరిగింది. హ్రజత్ బషీర్ (రజి) ఎంతక్ష ధైర్యసహసాలతో పోరాడుచుండగా వారి అరికాలుకు ఖడ్గము తగిలి గాయం ఏర్పడింది. ఫలితముగా తాను అమరులైనట్లుగా వారు భావించుకొనిరి. వీరు స్పృహతప్పి పడిపోయారని, లేదా మృతి చెంది ఉండ వచ్చునని శత్రువులు భావించి వదిలివేసిరి. కాని సాయంత్రము వేళ వారికి స్పృహ వచ్చినది. వీరు ఫదక్ వెళ్ళిరి. ఫదక్‌లో వీరు (రజి) కొన్ని రోజుల వరకు ఒక యూదుని ఇంట్లో బస చేసినారు. ఆ తరువాత మదీనాకు తిరిగి చేరుకొనిరి. అదే విధముగా హిజ్రి 7వ సంవత్సరము రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వీరికి 300 మంది సైన్యాన్ని అప్పగిస్తూ యుమన్ మరియు జుబార్ ప్రాంతాల వైపు సాగనంపిరి. ఈ ప్రాంతము ఫిదక్ మరియు ఖురఅ అనే లోయ ప్రాంతం మధ్యలో గలదు. ఇక్కడ గుత్‌ఫాన్‌కు చెందిన కొందరు వ్యక్తులు ఉయైయన బిన్ హిసున్ ఫజారితో కలసి పోయిరి. వీరందరు ఇస్లాంకు వ్యతిరేకముగా కుట్రలు చేయుచుండిరి. హ్రజత్ బషీర్ (రజి) వారితో పోరాడి వారిని అక్కడి నుండి ప్రారదోలిరి. కొందరిని ముసల్మానులు హతమార్చారు. మరి కొందరిని బంధించి తీసుకవచ్చారు. యుద్ధ సామాగ్రిని కూడ ప్రోగు చేసి తీసుకవచ్చారు. (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 402–403, బషీర్ బిన్ సీనఅద, (రజి) ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990).

ఇస్లాంకు నష్టం కల్గించుటకు ప్రయత్నించువారితో ఈ యుద్ధం చేయవలసి వచ్చింది. అందుకే వారి నుండి ముసల్మానులను కాపాడుకొనుటకు ఇలాంటి రక్షణ చర్యలను చేపట్టవలసి వచ్చింది. అంతేగాని హతమార్చడం, వారి సంపదను కొల్లగొట్టడం ఈ యుద్ధలక్ష్యం కాదు. ఈ విషయమును గూర్చి నేను గత జుమా ప్రసంగంలోనే ప్రస్తావించాను. ఒకసారి పొరపాటున ఏ కారణం లేకుండా చేసిన దాడి వలన మీరు ఎందుకు వారిపై దాడి చేశారు? అని ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులపై కోపాన్ని ప్రదర్శించిరి.

బషీర్ బిన్ సఅదను గూర్చి మరొక కథనము ఈ విధముగా గలదు. వారి కుమారులు హ్రజత్ నుఉమాన్ బిన్ బషీర్ (రజి) ఇలా ఉల్లేఖించిరి. వీరి కుమారుని పేరు నుఉమాన్ బిన్ బషీర్. ఒకసారి వారి తండ్రిని వారిని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు తీసుక వచ్చి, నేను నా ఈ కుమారుడికి ఒక బానిసను ఇచ్చాను అని విన్నవించుకొనిరి. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నీవు నీ మిగిలిన కుమారులందరికి ఈ విధముగానే బానిసలను ఇచ్చావా? అని ప్రశ్నించిరి. అందుకు వారు లేదని సమాధానమిచ్చిరి. అప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నీ కుమారుడిని నుండి ఆ బానిసను తిరిగి తీసుకొనుమని ఆదేశించిరి. (సహి బుఖారి, కితాబుల్ హిబ, బాబ్ హిబతు లిల్ వలద్, హదీస్ 2586).

మరొక కథనములోఈ విధముగా గలదు. హ్రజత్ నుఉమాన్ బిన్ బషీర్ (రజి) ఇట్లు తెల్పిరి. నా తండ్రి తన ధనములో నుండి కొంత ధనాన్ని నాకు ఇచ్చినారు. (ఇది కూడ బుఖారిలో ఉన్నటువంటి కథనము) అందుకు నా తల్లి అమ్రూ బిన్త్ రవాఅ నీవు ఈ విషయంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను సాక్షిగా నిలుపనంత వరకు నేను నీతో ఏకీభవించనని తెలిపెను. ఫలితముగా నా తండ్రి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వెళ్ళి నాకు బహూకరించిన ధనానికి సాక్షిగా ఉండాలని కోరిరి. అప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నీవు నీ కుమారులందరికి ఈ విధముగానే బహూకరించావా? అని ప్రశ్నించిరి. అందరికి సమానముగా ధనము లేదా ఏదేనినైనను బహూకరించావా? లేదా? అని అడిగిరి. అందుకు నా తండ్రి లేదని సమాధానమిచ్చిరి. అప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం దైవభీతిని ఏర్పర్చుకొనుము. నీ పిల్లలతో సమానత్వముగా వ్యవహ రించుమని ఆదేశించిరి. ఫలితముగా నా తండ్రి ఇంటికి తిరిగి వచ్చి నాకు బహూకరించిన దానిని తిరిగి తీసుకొనిరి. (సహి బుఖారి, కితాబుల్ హిబ, బాబుల్ అష్‌హాదు ఫి హిబ హదీస్ 2587).

సహి ముస్లిం కథనము ప్రకారం నన్ను సాక్షిగా నిలుపకుము, ఎందుకనగా నేను దౌర్జన్యంపై సాక్షిగా నిలబడలేనని ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం హెచ్చరించిరి. (సహి ముస్లిం, కితాబుల్ హిబాత్, బాబ్ కరాహియతు తఫ్జిలూ బఅజు అవ్‌లాదు ఫిల్ హిబతు, హదీస్ 4182).

ఈ సమన్యను, ఈ హదీస్‌ను విశ్లేషిస్తూ, వివరించుతూ ఇలాంటి బహుమానంలను గూర్చి తెలియజేస్తూ హ్రజత్ ముస్లేహ్ మౌవూద్ (రజి) ఎంతో గొప్పగా, ఎంతో చక్కటి మార్గదర్శకం చేసినారు. వారిట్లు తెల్పిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఈ ఆదేశం బహుశ కొన్ని అమూల్యమైన వస్తువుల విషయంను గూర్చి అయి ఉండవచ్చును. అంతేగాని చిన్న చిన్న విషయాలకు ఈ ఆదేశం వర్తించదు. ఉదా॥ ఒకవేళ మనం అరటి పండు తినుచున్నచో మన వద్ద ఉన్న పిల్లలకు అరటి పండును ఇస్తాము, ఇతరులు వేరొక చోట ఉండడం వలన వారికి ఇవ్వలేక పోవచ్చును. హదీస్‌లలో గుర్రాలు, ధనము, బానిసలు లేదా మరేదైన విలువైన వస్తువులను గూర్చిన ఉదాహారణలు అధికముగా మనకు లభించును. ఒక సందర్భములో ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక అనుచరునితో ఇట్లనిరి. ఒకవేళ ఇవ్వదలచు కున్నచో ప్రతి ఒక్క కుమారుడికి ఒక్కొక్క గుర్రమును ఇవ్వము లేదా ఎవరికి ఇవ్వకుము. అందుకు కారణం అరబ్ దేశంలో గుర్రాలు చాలా ఖరీదైనవి. ఒకవేళ బానిసలను గూర్చి అయినచో బానిసలు కూడ ఆస్థిగానే భావించేవారు. ఒక విలువైన వస్తువుగా భావించేవారు. సోత్తుగా భావించేవారు. అందుకోసమే తిరస్కరించడం జరిగింది. గుర్రాలను కూడ అరబ్‌లు చాలా విలువైన ఆస్థిగా భావించేదరు) కావున ఒకరి పట్ల మరొకరికి అసూయ ద్వేషాలు వంటివి రేకెత్తించునట్టి వస్తువుల విషయంలో ఈ ఆదేశం వర్తించును. ఒక కుమారుడికి ఇచ్చి మరొక కుమారుడికి ఇవ్వనిచో ఒకరి పట్ల మరొకరి హృదయంలో వైషమ్యాలు పెరుగును. మరల వారు (రజి) ఇలా తెల్పిరి. అంతేగాని చిన్న చిన్న అంశాలకు ఈ ఆదేశం వర్తించదు. ఉదా॥ మనం బజార్‌కు వెళ్ళినప్పుడు మనతో ఒక బాలుడు వచ్చినచో అతనికి మనం కోటు కొరకు వస్త్రంను కొనుగోలు చేసినచో అది సమంజసమే

అవుతుంది. అంతేగాని అందరికి  ఒకేసారి కొనుగోలు చేయనంత వరకు  ఏ ఒక్కరికి కొనుగోలు చేయకూడదని ఆలోచించడం సమంజసం కాదు. మరల వారిట్లు తెల్పిరి. కొన్ని సందర్భాలలో  మనకు ఎవరైన ఏదైన బహుమానంను  పంపినప్పుడు ఆ సమయంలో మన వద్ద ఉన్న కుమారుడు ఇది నాకు ఇవ్వమని అడిగినచో  మనం అతనికి ఇచ్చేస్తుంటాము. అంత మాత్రమున మనం మిగిలిన వారికి ఇవ్వమని అర్థం కాదు. ఈ సారి  ఎక్కడి నుండైన మరల బహుమానం వచ్చినచో మరొకరికి  ఇచ్చేదమని అర్థం. కావున ఈ ఆదేశం ఇలాంటి చిన్న చిన్న అంశాలకు చెందినది కాదు. కేవలం పెద్ద పెద్ద అంశాలకు అది కూడ ఏదేని తారతమ్యం చూపినచో  పరస్పరం వైరములు కల్గునట్టి అంశాలకు చెందును. నా సాంప్రదాయమేమనగా నా కుమారులలో  ఎవరైన యవ్వనంలోకి అడుగిడినచో నేను వారికి ఒక భూమిని ఇచ్చెదను. ఫలితముగా వారు దానిపై వసియ్యత్ చేయుదురు. (వారికి ఆస్థిగా ఉండును, వారు వసియ్యత్ చేయుదురు, అందుకు చందా కూడ చెల్లించెదరు). అంతమాత్రమున నేను నా మిగిలిన కుమారులకు అన్యాయం చేయుచున్నానని ఏమాత్రం అర్థం కాదు. మిగిలిన వారు యవ్వనంలోకి అడుగిడగానే వారికి కూడ కొంత భూమిని అప్పగించెదను. ఆస్థికూడ ఇతరులలో తారతమ్యాలను పెంచునట్టి కాకూడదు.  ఒకవేళ ఎవరైన తన మిగిలిన కుమారులలో ఈర్ష్య కలుగునట్టి ఆస్థిని బహుకరించినచో దానిని తిరిగి తీసుకోవలెనని ఖుర్ఆన్ ఆదేశించెను. బంధువులు కూడ వారిని ఇలాంటి పాపముల నుండి కాపాడవలెను. (అల్ ఫజల్, ఏప్రిల్ 16, 1960, పుట 5).

మరొక సందర్భములో కూడ ఇలాంటి బహుమానంనకు చెందిన సమస్యయే ఎదురైనది.  ముఫ్తి గారు చర్చకు తీసుకవచ్చినప్పుడు హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (రజి)  ఈ విధముగా తెల్పిరి. ఈ విషయంలో మనం ఆస్థి పంపకాలను గూర్చి పవిత్ర ఖుర్ఆన్ ఇచ్చినటు వంటి ఆదేశాలను  చూడవలసి యుంది. పవిత్ర ఖుర్ఆన్ ఇలాంటి బహుమానంను గూర్చి ఎక్కడ ప్రస్తావించలేదు. కేవలం వారసులను  నిర్ణయించడం జరిగింది. అందరికి సమాన భాగాలు  వర్తించునని తెల్పినది. కొన్ని సందర్భాలలో ప్రజలు వారి ఆస్థులను పంపకాలు చేయునప్పుడు ఈ విషయాన్ని గుర్తు పెట్టుకోరు. ఫలితముగా వ్యాజ్యములు కొనసాగుతుంటాయి. కోపతాపాలు పెరుగు తుంటాయి.

మరల వారిట్లనిరి.  ఖుర్ఆన్  నిర్ణయించిన భాగాలను మనం మార్చలేము. ఆ విధముగా భాగాలు ప్రకటించుటలో గల ఆంతర్యమేమిటని  మాత్రమే మనము ఇప్పుడు చూడాలి. పంపకాల దృష్ట్యా కుమారులందరికి సమానంగా ఎందుకు పంచి ఇవ్వాలి?. ఒక కుమారుడి ఫిర్యాదు మేరకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మరోక కుమారుడికి కూడ   కొనుగోలు చేసి ఇవ్వుము లేదా ఆ కుమారుడి నుండి కూడ ఇచ్చిన దానిని వెనుదిరిగి తీసుకొనుమని ఎందుకు ఆదేశించారు?. అందులో గల ఆంతర్యమేమనగా ఏ విధముగానైతే పిల్లలు తమ తల్లిదండ్రుల పట్ల విధేయతను ప్రదర్శించడం ముఖ్యమో అదే విధముగా తల్లిదండ్రులు కూడ తమ పిల్లలను సమానంగా చూసుకోవడం, సమానంగా ప్రేమించడం, ఆధరించడం కూడ ముఖ్యమే. ఒకవేళ తల్లిదండ్రులు ఈ ఆదేశాన్ని వ్యతిరేకిస్తూ నడుచుకున్నచో, ఒకవైపే మ్రొగ్గు చూపినచో బహుశ పిల్లలు కూడ వారి బాధ్యతల నుండి తప్పుకొందురు. పిల్లలు వారి తల్లి దండ్రుల బాధ్యతను  నెరవేర్చెదరు, కాని  వారు తమ బాధ్యతలను నెరవేర్చునప్పుడు అనగా తల్లి దండ్రులకు సేవ చేయునప్పుడు వారు మనస్ఫూర్తిగా, ప్రేమగా సేవ చేయలేక పోవుదురు. లేదా పిల్లలు నామ మాత్రముగా వారికి సేవ చేయుదురు. అల్లాహ్ తాలా ఆదేశించినాడని, అందుకే సేవ చేయాలని చేయుదురు తప్ప, ప్రేమతో మనస్ఫూర్తిగా సేవ చేయలేరు.

పిల్లల పట్ల నడిచే ఇలాంటి నడవడిక, తల్లి దండ్రులు మరియు పిల్లలలో ఉండే  ప్రేమానురాగాలు నాశనమగుటకు కారణమైనదని కొందరు వ్రాస్తుంటారు. అందుకోసమే ఇస్లాం ఇలాంటి నడవడికను రద్దు చేసింది. పైగా వసియ్యత్, బహుమానం పిల్లలకు కాదు ధార్మిక అవసరాల కొరకు మరియు ఇతర బంధువు మిత్రుల కొరకు అని తేల్చి చెప్పింది. పిల్లలు మరియు  వారసులు కాకుండ ఇతరుల కొరకు మనం వసియ్యత్ చేయవచ్చును లేదా బహుమానంగా ఇవ్వవచ్చును. ఎందుకనగా అలాంటివారు ఆస్తిలో హక్కును కల్గి ఉండరు. ఈ విధానం వలన పిల్లలు నష్టపోరు, వారి వ్యక్తిత్వం దెబ్బతినదు. దేవుని మార్గంలో ఖర్చు చేయబడుతుంది కావున వారిలో ఎలాంటి ద్వేషాలు ఏర్పడవు. వారికి ఎలాంటి బాధ కలుగదు. కాని బహుమానం గాని వసియ్యత్ గాని వారసులలో ఏ ఒక్కరికైన వ్రాసినచో అది చెల్లుబాటు కాదు. ఈ అంశంలో ఒక విషయాన్ని అర్థం చేసుకోవాలి. అదే మనగా సమయానుకూల బాధ్యతను  నెరవేర్చవలసి ఉంటుంది. అందుకు ఉదాహరణను ఈ విధముగా అర్థం చేసుకోవచ్చును. ఒక వ్యక్తికి నలుగురు కొడుకులు. అతడు అందరి కన్న పెద్ద కుమారుడిని ఎం.ఏ చదువించాడు. మిగిలిన కుమారులు చిన్న చిన్న తరగతులలోనే కొనసాగుచున్నారు. అనుకోకుండా అతని ఉధ్యోగం పోయినది. లేదా అతని ఆదాయం తగ్గిపోయినది. ఫలితముగా మిగిలిన కుమారుల చదువు మధ్యలోనే ఆగిపోయింది. కావున దీనిని ఆసరగా చేసుకొని అతడు పెద్ద కుమారుడికి మరియు మిగిలిన కుమారుల మధ్య తారతమ్యాలు చూపడని ఆరోపణలు చేయడం సమంజసం అనబడదు. అది కేవలం అనుకోకుండా జరిగిన సంఘటన మాత్రమే. వాస్తవానికి నేను పెద్ద వాడిని చదువించిన తరువాత మిగిలిన వారిని కూడ క్రమక్రమముగా ఎం.ఏ వరకు చదువించెదనని లేదా వారు చదువుకున్నంత వరకు చదువించెదననిఅతడు ఊహించుకున్నాడు. అనగా అవసరాల దృష్ట్యా అతడు ఆ బాధ్యతను పంచుకున్నాడు. (అతనిది సత్సంకల్పమే) ప్రస్తుతం నేను ఈ పని చేస్తాను. ఆ తరువాత రెండవ కుమారుడి  సమయం రాగానే నేను ఇలా నడుచుకుంటాను అని భావించుకొనెను. కాని అంతలోనే పరిస్థితులు మారిపోయినవి. ఫలితముగా అతడు తన ఆశయాలను  నెరవేర్చుకోలేక పోయాడు. కాని ఇందుకు భిన్నముగా ఎవరైన ఒక తండ్రి, తన పెద్ద కుమారుడికి సంతానం కలుగగానే అతనికి రెండు వేల రూపాయలు ఇచ్చి నీవు వ్యాపారం చేసుకొమ్మని సహకరించి, రెండవ కుమారుడికి సంతానం కల్గినప్పుడు ఏ విధమైన సహాయం చేయకున్నచో ఇది సమంజసం అనబడదు. ఇది తారతమ్యములు కలుగజేయునట్టి చర్య అగును. మొత్తానికి బహుమానం, అస్తి పంపకాల విషయంలో ఈ శాస్త్రీయ సిద్ధాంతాలను ప్రతి ఒక్కరు ఆస్తులను పంచునప్పుడు, వసియ్యత్ చేయునప్పుడు, బహుమానంలను ఇచ్చునప్పుడు తప్పకుండా గుర్తుపెట్టుకోవలెను. (ముస్లేహ్ మౌవూద్ (రజి) ఉపదేశములు, సయ్యద్ శంషుల్ హఖ్ మురబ్బి సిల్‌సిలా గారు పుట 316–317).

ఖందఖ్ యుద్ధ సమయంను గూర్చి మరొక కథనము ఈ విధముగా గలదు. హజ్రత్ బషీర్ బిన్ సఅద్ (ఈ అనుచరుని ప్రస్తావనయే కొనసాగు చున్నది) కుమార్తే ఈ విధముగా తెల్పుచున్నది. నా తల్లి అమ్రూ బిన్త్ రవాఅ నా బట్టలలో కొన్ని ఖర్జూరములు  వేసి, ఇవి మీ తండ్రిగారికి మరియు మామ గారికి ఇచ్చి ఇవే మీ కొరకు ఉదయపు భోజనమని తెల్పి రమ్మని కోరిరి. వారి (రజి) కుమార్తే మరల ఇట్లనిరి. నేను ఆ ఖర్జూరములను తీసుకొని బయలు దేరినాను. ఆ క్రమంలోనే నేను నా తండ్రిని, మేనమామను గాలించుతూ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ముందు నుండి వెళ్ళుచుండగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నన్ను చూసి ఓ బాలికా! నీ వద్ద ఏమి యున్నవి? అని ప్రశ్నించిరి. అందుకు నేను ఓ రసూలుల్లాహ్! ఇందులో ఖర్జూర ఫలములు గలవని, వీటిని మా అమ్మ మా తండ్రిగారైన  బషీర్ బిన్ సఅద్ మరియు మా మేనమామ అయిన అబ్దుల్లాహ్ బిన్ రవాఅ  కొరకు పంపినారని విన్నవించు కొంటిని. అప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ బాలికతో ఆ ఖర్జూరములను నాకు ఇవ్వుమని ఆదేశించిరి. నేను ఆ ఖర్జూరములను  హుజూర్ (స) రెండు చేతులలో పోశాను. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ ఖర్జూరములను ఒక వస్త్రముపై పోసిరి. ఆపై వాటిని మరోక వస్త్రముతో కప్పి పుచ్చినారు. అనుచరులను భోజనానికి పిలువుమని మరోక అనుచరున్ని ఆదేశించినారు. ఫలితముగా గొయ్యి త్రవ్వు వారందరు ఏకమైనారు. వారందరు ఆ ఖర్జూరములను ఆరగించసాగిరి. ఆ ఖర్జూరములు రెట్టింపవసాగాయి. ఖందఖ్ ప్రజలందరు ఆరగించిన తరువాత ఖర్జూరములు వస్త్రము అంచునుండి క్రింద పడసాగాయి. వాటిలో చాలా శుభములు కలిగినాయి. (సీరత్ ఇబ్నే హష్షామ్, పుట 454 –455, బాబ్  మా జహరల్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మిన్ ఆలే ఆయాత్ ఫి హఫ్రల్ ఖందఖ్, ప్రచురణ దారే ఇబ్నే  హాజమ్ బెహ్‌రూత్ 2009).

హజ్రత్ అబూబకర్ (రజి) ఖిలాఫత్ కాలంలో అనగా హిజ్రి 12వ సంవత్సరములో హజ్రత్ బషీర్ (రజి) హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ (రజి)తో కలసి అయినుత్తమ్రు యుద్దంలో పాల్గొనిరి.  ఆ యుద్దంలోనే హజ్రత్ బషీర్ (రజి) వీరమరణం పొందిరి. (అసాబ సంపుటి 1, పుట 442,  బషీర్ బిన్  సఅద్ (రజి)  ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1995).

అయినుత్తమ్రు కూఫాకు సమీపంలో ఉన్న ఒక్క ప్రాంతం. ముసల్మానులు ఆప్రాంతముపై  హిజ్రి 12వ సంవత్సరములో  హజ్రత్ అబూబకర్ (రజి) ఖిలాఫత్ కాలంలో విజయం సాధించినారు. (ముఅజుముల్ బల్‌దాన్ సంపుటి 4, పుట 199, ప్రచురణ దారుల్  కుతుబుల్ ఇల్మియత్  బెహ్‌రూత్)

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం  హిజ్రి 7వ సంవత్సరము జుల్ ఖాఇద మాసంలో బదులు ఉమ్రా కొరకు బయలుదేరుటకు ముందు ఆయుధాలను పంపినారు. అట్టి ఆయుధాలకు రక్షకుడిగా హజ్రత్ బషీర్ బిన్  సఅద (రజి)ను నియమించిరి. (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి3, పుట 403, బషీర్ బిన్  సఅద (రజి) ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990).

బదులు ఉమ్రాను గూర్చి తెలుపనదేమనగా హుదేబియాలో  చేసుకున్న సంధి వలన ఆ సంవత్సరము ఉమ్రా చేయలేక పోయారు. ఆ సంధిలో "ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వచ్చే సంవత్సరము  మక్కాకు చేరుకొని ఉమ్రాను పూర్తి చేయుదురు. మూడు రోజులు మక్కాలో  బస చేయుదురు" అని ఒక నిబంధన వ్రాసుకోవడం జరిగింది. (సహి బుఖారి కితాబుల్  మఘాజి,  బాబ్  ఉమ్రతుల్ ఖజాఅ హదసీం 4252).

తరువాత సంవత్సరం అందులో ఉన్న నిబంధనను అనుసరించి హిజ్రి 7వ సంవత్సరము జుల్ ఖాయిద మాసంలో  ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం  ఉమ్రా చెల్లించుటకు మక్కా బయలు దేరినారు. అంతకు ముందు  " గత సంవత్సరము హుదేబియాకు వచ్చిన వారందరు నా వెంట రావలెను " అని ప్రకటన కూడ చేసిరి. కావున ఖైబర్ యుద్ధంలో వీరమరణం పొందినవారు, లేదా యుద్ధంలో గాయపడి తరువాత కాలంలో మరణించినవారు తప్ప హుదేబియాలో పాల్గొన మిగిలిన వారందరు హుజూర్ (స) వెంట బయలు దేరినారు. ఈ క్రమంలోనే కొందిరికి ఆయుధాలను అప్పగించి ముందుకు పంపినారు. ఉమ్రా కోసం వెళ్ళువారికి ఆయుధాలు ఎందుకు? అనేది ఇక్కడ తలెత్తునట్టి ప్రశ్న. ఇందు కొరకు మనకు లభించు సమాధానమేమనగా, మక్కాకు చెందిన అవిశ్వాసులు తమ వాగ్దానంను పూర్తి చేస్తారనే నమ్మకం హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంకు నమ్మకం కలుగలేదు. అనూహ్యముగా ఒకవేళ యుద్ధం జరిగినచో, అందుకని ముందు జాగ్రతగా యుద్దంనకు  కావలసిన ఆయుధాలను ముందుగానే మక్కాకు పంపించడం జరిగింది. బయలు దేరుటకు ముందు అబూ రహమ్ ఘుఫ్ఫారి అనే అన్సారి అనుచరుడిని హుజూర్ (స) మదీనాకు నాయకుడిగా నియమించిరి.  2000వేల మంది ముసల్మానులు, అందులో 100 మంది గుర్రాలపై స్వారి చేయువారు గలరు,  హుజూర్ (స)తో కలసి మక్కాకు ప్రయాణమైనారు. ఖుర్బాని కొరకు 60 ఒంటెలు కూడ వారితో పాటు గలవు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి

వసల్లం ఆయుధాలతో మరియు యుద్ధ సామాగ్రితో మక్కాకు ప్రయాణమైన విషయం తెలియగానే మక్కా వాసులు భయభ్రాంతులకు గురైనారు. వాస్తవాన్ని తెలుసుకోవడం కోసం వారు కొంత మందిని మర్ర జ్జహర్ ప్రాంతం వరకు రాయబారులుగా పంపినారు. వీరు ముందు ప్రయాణిస్తున్న సైన్యానికి నాయకుడైన ముహమ్మద్ బిన్ ముసల్మా (రజి)ను మర్ర జ్జహర్ ప్రాంతంలో ఖురైష్ రాయబారులు కలుసుకొనిరి. నబీయేకరీం సల్లల్లాహు అలైహి వసల్లం హుదేబియా నిబంధన ప్రకారమే ఆయుధ రహితముగానే మక్కా ప్రవేశించుదురనే నమ్మకాన్ని వారు (రజి) ఖురైష్ రాయబారులకు కల్పించిరి. ఫలితముగా వారు సంతృప్తిని వ్యక్తపర్చిరి. ఆ క్రమంలోనే హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం మక్కా నుండి 60మైళ్ళ దూరంలో ఉన్నటువంటి ఉజుజ్ ప్రాంతానికి చేరుకోగానే ఆయుధాలన్నింటిని అక్కడే భద్రపర్చిరి. ఆపై బషీర్ బిన్ సఅద నాయకత్వంలో మరికొొందరు అనుచరులను ఆయుధాల రక్షణకై నియమించిరి. హుజూర్ (స) కేవలం ఒక ఖడ్గం తప్ప మరేమి తమ వెంట తీసుకవెళ్ళలేదు. అనుచరుల సమూహంతో లబ్బేక్‌ను ఉచ్చరిస్తూ ఖాన కాబా వైపు ముందుకు వెళ్ళసాగిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పూర్తిగా ఖాన కాబాలోకి చేరుకున్న తరువాత అక్కడి ఖురైష్‌లు ఈ దృశ్యాన్ని చూడలేక ఆ సమయంలో ఈర్ష్యతో చుట్టు ప్రక్కల ఉన్నటువంటి గుట్టలపైకి వెళ్ళిపోయారని కూడ చెప్పుకోవడం జరిగింది. ముసల్మానులు ఈ విధముగా ప్రదర్శనలు చేయడం మేము చూడలేక పోవుచున్నామని అనేకులు తెల్పుచూ గుట్టలపైకి వెళ్ళగా మరి కొందరు వారి సలహా మండలి అయినటువంటి దారున్నద్వాలో ఏకమయ్యి, ఏకేశ్వరత్వపు మైకంలో మునిగిపోయిన ముసల్మానుల ప్రదర్శనలను కన్నులు తెరచి అసూయతో చూడసాగిరి. మరి కొందరు ఈ ముసల్మానులు ఆకలి దప్పికలతో ఉన్నారు, వీరు ఎలా ప్రదర్శనలు చేయుదరని చర్చించు కోసాగిరి. వారిని ఆకలి మరియు మదీనా వాతవరణం చాలా బలహీనులను చేసిందని చెప్పుకోసాగిరి. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం మస్జిద్ హరామ్‌కు చేరుకొని ఇజ్తిబా చేసుకొనిరి. అనగా తమ వద్ద ఉన్నటువంటి దుప్పటిని తమ కుడి భుజం, కుడి భాగం కనబడునట్లుగా చుట్టుకొనిరి. ఆపై ఈ అవిశ్వాసులపై తమ శక్తి సామర్థ్యములను ప్రదర్శించువారిపై అల్లాహ్ కరుణించుగాకా! అని దుఆ చేసిరి. అవిశ్వాసులు మాట్లాడుకుంటున్న మాటలు హుజూర్ (స)కు వినిపించాయి. అందుకే వారు (స) అనుచరులతో మీ గురించి అవిశ్వాసులు ఈ విధముగా మాట్లాడుకుంటున్నారు. కావున మీరు మీ బల ప్రదర్శనను ప్రదర్శించుమని ఆదేశించిరి. వారికి మీ బలహీన శరీరం గాకుండా దృఢమైన శరీరం, విశాలమైన చాతి కనిపించునట్లుగా ప్రదర్శనలు చేయుమనిరి. ఆ తరువాత హుజూర్ (స) తమ అనుచరులతో కలసి మొదటి మూడు ప్రదక్షణలు చేతులు ఊపుకుంటు హుందాగా వడివడిగా నడుచుకుంటూ ప్రదక్షనలు చేసినారు. ఈ ప్రక్రియనే అరబి భాషలో రమల్ అందురు. ఈ సాంప్రదాయం నేటికి కొనసాగుచున్నది. ప్రళయదినం వరకు కూడ కొనసాగును. ప్రదక్షణలు చేయు ప్రతి ప్రదక్షికుడు మొదటి మూడు ప్రదక్షణలు రమల్‌గా చేయును. ఇది ఈ రమల్ వాస్తవికత. (వివరణ జర్కాని అలా మవాహిబు అల్ లదునియా సంపుటి3, పుట 314-317, 321-323, బాబ్ ఉమ్రతుల్‌ఖజా, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1996) ( సీరత్ ఇబ్నే హష్షామ్ పుట 529, బాబ్ ఉమ్రతుల్ ఖజా.... ప్రచురణ దారే ఇబ్నే హజమ్ బెహ్రూత్ 2009)

(లుఘతుల్ హదీస్ సంపుటి 2, పుట 163, ప్రచురణ నుఉమాని ఖుతుబ్ ఖాన లాహెూర్ 2005).

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎన్ని ఉమ్రాలు చేశారు?. ఈ విషయంను గూర్చి బుఖారి హదీలను క్షుణ్ణముగా పరిశీలించినచో ఉల్లేకుడు ఈ విధముగా తెల్పినాడు. నేను హజ్రత్ అనస్ (రజి)ను ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎన్ని ఉమ్రాలను చేశారు? అని ప్రశ్నించగా, వారు 4 అని సమాధానమిచ్చిరి. ఉమ్రా హుదేబియా ఇది జుల్ ఖాయిదలో చేయడం జరిగింది. వాస్తవానికి ఆ సంవత్సరం ఉమ్రా చేయలేదు. కాని హుదేభియా ప్రాంతములో ఖుర్బాని ఇచ్చినందున, తల నీలాలు తీసినందున కొందరు దీనిని కూడ ఉమ్రా గానే లెక్కించెదరు. రెండవ ఉమ్రా అన్యారాధులు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను హుదేబియాలో అడ్డుకున్న తరువాతి సంవత్సరం చేయడం జరిగింది. అనగా తదుపరి సంవత్సరం జుల్‌ఖాయిదా మాసంలో చేయడం జరిగింది. ఇది రెండవ ఉమ్రా. అనగా మొదటి సంవత్సరం ఉమ్రా కొరకు బయలు దేరారు, కాని హుదేబియా ప్రాంతంలో ఖురైష్‌లు అడ్డుకొని నిబంధనలు వ్రాసుకొనిరి. ఆ సమయంలో కేవలం ఖుర్బాని ఇవ్వడం జరిగింది మరియు తల నీలాలు తీయించుకోవడం జరిగింది. తదుపరి సంవత్సరం నిబంధనల ప్రకారం జుల్ ఖాయిదా మాసంలోనే ఉమ్రా చేయడం జరిగింది. ఆ తరువాత మూడవ ఉమ్రా జిఇరాన సమయంలో చేయడమైనది. అనగా యుద్ధ సంపదను పంచిపెట్టిన సంవత్సరం. ఉల్లేకుడు ఇట్లనెను. నా దృష్టిలో బహుశా ఇది హునైన్ యుద్ధ సంపదను పంచిపెట్టిన సంవత్సరం. ఆ యుద్ధం తరువాత కూడ హుజూర్ (స) ఉమ్రా చేశారు. ఉల్లేకుడు మరల ఇట్లు ప్రశ్నించెను. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎన్ని హజ్ యాత్రలు చేశారు?. అందుకు హజ్రత్ అనస్ రజి ఒక్కటే అని సమాధానమిచ్చిరి. హుజూర్ (స) హజ్ యాత్ర ముగించిన తరువాత కూడ ఉమ్రా చేసినారు. కావున కొందరు నాలుగు ఉమ్రాలుగా లెక్కిస్తుంటారు. మరి కొందరు మాత్రం రెండుగానే లెక్కిస్తుంటారు.

(సహి బుఖారి కితాబుల్ ఉమ్రత్, బాబ్ కమ్ ఉతమిరు అన్నబియ్యు (స) హదీస్ 1778, 1779).

హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ (రజి) హస్తముపై సఖీఫా బనూ సఅద రోజున అన్సారులలో బైఅత్ చేసినవారిలో హజ్రత్ బషీర్ బిన్ సఅద్ (రజి) మొదటి వారు. (ఇస్తియాబ్ సంపుటి 1, పుట 172, 173 బషీర్ బిన్ సఅద (రజి) ప్రచురణ దారుల్ జీల్ బెహ్రూత్ 1992).

సఖీఫా బనూ సఅద అనగానేమి?. దీనిని గూర్చి ఈ విధముగా లిఖించబడి యున్నది. మదీనాలో బనూ ఖజ్‌రజ్ తెగవారు కూర్చొను ప్రదేశంను సఖీఫా బనూ సఅద అని పిలుస్తుంటారు. (ముఅజముల్ బలదాన్ సంపుటి 3, పుట 259, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్) మొత్తానికి ఇదొక గది. లేదా ఆ కాలంలో ఒక షెడ్డుగా దానిని నిర్మించుకున్నారు. నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం పరమపదించిన తరువాత ఇక్కడే అనగా సఖీఖ బనూ సఅదలో బనూ ఖజ్‌రజ్ వారు నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఉత్తరాధికారి విషయంలో ఒక సమావేశం ఏర్పాటు చేసినారు. ఆ సమావేశం గూర్చి హజ్రత్ ఉమర్ (రజి)కు తెలియజేస్తూ దాంబికులు మరియు అన్సారుల వలన ఏదేని విపత్తు తలెత్తవచ్చుననే ఆందోళనను కూడ వ్యక్తపర్చిరి. అందుకు వెంటనే హజ్రత్ ఉమర్ ఫారూఖ్ (రజి) హజ్రత్ అబూబకర్ (రజి) తమ వెంట తీసుకొని సఖీఫా బనూ సఅదకు చేరుకొనిరి. అక్కడ చేరుకోగా బనూ ఖజ్‌రజ్ వారు తమకు తాము ఉత్తరాధికారత్వంనకు అర్హులమని ప్రకటించుకొనుచుండగా బనూ ఔస్ వారు వారిని వ్యతిరేకించుచుండిరి. వారు మదీనాకు చెందిన అన్సారులలోని ఇరు వర్గీయులు. అట్టి సమయంలో ఒక అన్సారి అనుచరుడు నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం సలహాను గుర్తుచేసిరి. దానిసారంశమేమనగా నాయకులు ఖురైష్‌ల నుండే ఎన్నుకోబడుదురు. ఈ విషయం అక్కడ వాదోపవాదాలు చేయుచున్న వారి హృదయాలలో దిగిపోయినది. ఫలితముగా అన్సారులు తమ ప్రకటనలను విరమించుకున్నారు. ఆపై వెంటనే అందరు కలసి హజ్రత్ అబూబకర్ (రజి) హస్తముపై బైఅత్ చేసినారు. అయినా కూడ హజ్రత్ అబూబకర్ (రజి) " మీరందరు సఖీఫా బనూ సఅది బైఅత్ నుండి స్వతంత్రులు. ఒకవేళ ఎవరికైన ఏదేని అభ్యంతరం ఉన్నచో తెలుపండి " అని మూడు రోజుల వరకు ప్రకటిస్తూనే ఉన్నారు. కాని ఎవరు కూడ ఎలాంటి అభ్యంతరమును తెలుపలేదు. ఈ విషయమును డాక్టర్ హమీదుల్లాహ్ సాహెబ్ గారి పుస్తకము నుండి సేకరించడమైనది. (సీరత్ ఇబ్నే హష్షామ్, పుట 668, అమర్ సఖీఫా బని సఅద, ప్రచురణ దార్ ఇబ్నే హజమ్ బెహ్రూత్ 2009) ( సేకరణ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి నాయకత్వం, ఉత్తారాధికత్వం. రచయిత డాక్టర్ హమీదుల్లాహ్ అనువాదం ప్రొఫేసర్ ఖాలిద్ పర్వేజ్, పుట 155-156, ప్రచురణ అల్ మక్తబతు రహ్మానియత్ లాహెూర్).

కాని దీనికి సంబంధించిన పూర్తి వివరాలు ఈ విధముగా గలవు. ఎప్పుడైతే ఇలాంటి సమావేశం ప్రారంభమైనదో, పరస్పరం చర్చించుకోవడం ప్రారంభించారు. దాంబికులు అన్సారులను రెచ్చగొట్టుటకు ప్రయత్నిస్తున్నారు. ఈ విషయాన్ని తెలుసుకొని హజ్రత్ ఉమర్ (రజి) మరియు హజ్రత్ అబూబకర్ (రజి) ఇరువురు అక్కడి చేరుకోగా, అన్సారులు తమ అభిప్రాయమును వ్యక్తపర్చిరి. ఫలితముగా హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ (రజి) కూడ తమ అభిప్రాయమును వ్యక్తపర్చిరి. ఆ కార్యక్రమము ద్వారా బహిర్గతమవునదేమనగా అన్సారులు, ముఅజిర్‌లు ఇరువురు ఇస్లాం ప్రగతి కొరకు ఆలోచించుచుండిరి. మరోవైపు దాంబికులు అల్లరులు సృష్టించుటకు ప్రయత్నించసాగిరి. కాని అన్సార్‌లలోని విశ్వాసులు ఇస్లాం ప్రగతి కొరకే ఆలోచించుచుండిరి. అనగా అన్సార్‌లలోనైన, ముఅజిర్‌లలోనైన ఖిలాఫత్ లేదా ఇమామత్ స్థాపన తప్పకుండా జరగాలి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తరువాత వీరందరు ఖిలాఫత్‌ను ఆశించుచుండిరి. ఈ ఆకాంక్షయే వవారిలో బలంగా గలదు. వారు ఒక్కరోజు కూడ జమాఅత్ లేకుండా, ఇమాం లేకుండా జీవించుటకు సిద్దముగా లేకుండిరి. ఈ క్రమంలోనే అన్సార్‌లలో నుండే అమీరు ఎన్నుకోబడాలని ఒకరు అభిప్రాయమును తెల్పిరి. మరొకరు ముఅజిర్‌లలో నుండి అమీర్‌ను ఎన్నుకోవాలని అభిప్రాయమును తెల్పిరి. ఎందుకనగా వీరిని కాదన్నచో అరబ్‌లో ఎక్కడ కూడ అధికారం నిలువదు. ఈ రెండు కాకుండా ఇరువర్గాల నుండి అనగా అన్సార్‌లలో నుండి ముఅజిర్‌లలో నుండి ఒక్కొక్కరుగా ఇరువురు అమీర్‌లు ఎన్నుకోబడాలని మరొకరు అభిప్రాయమును వ్యక్తపర్చిరి. ప్రస్తుత





సమయంలో ఖురైష్‌ల నుండే అమీర్‌ను ఎన్నుకోవడం అత్యవసరమని ముఅజిర్‌లు అన్సారులకు నచ్చజెప్పిరి. ఈ క్రమంలోనే వారు తమ వాదనలకు బలాన్ని చేకూర్చుటకు ఆс హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తరువాత ఖురైష్‌ల నుండే ఇమాంను ఎన్నుకోబడాలని తెల్పు హుజూర్(స) గారి ఒక భవిష్యవాణిని **అల్ అయిమ్మతు మిన్ ఖురైషి**ని కూడ సాక్షిగా ప్రవేశపెట్టిరి. అనగా ఖురైష్‌ల నుండే ఇమాంలు ఎన్నుకోబడాలి. ఈ విషయమును గూర్చి పైన కూడ తెలుపడం జరిగింది. (సీరతుల్ హల్బియా, సంపుటి 3, పుట 504-506, బాబ్ యజ్‌కురూ ఫిహి మిదతుల్ మర్జా .. ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2002).

హజ్రత్ అబూ ఉబైదహ్ బిన్ జరాహ్ అన్సార్‌లను ఉద్దేశించి ఇలా ప్రసంగించిరి. ఓ మదీనాకు చెందిన అన్సార్‌లారా!. మీరు అందరికన్న ముందుగా ఈ ధర్మానికి సేవ చేయుటకు తమను తాము అర్పించుకున్నారు. కావున నేడు మీరు ఈ ధర్మము చెడుపోవుటకు, విచ్చలవిడిగా అవుటకు కారకులు కాకుము. అన్సార్‌లలో నుండి అమీర్‌గా ఎన్నుకోబడాలని లేదా అన్సార్‌లలో నుండి ముఅజిర్‌లలో నుండి ఒక్కొక్కరు అమీర్‌గా ఎన్నుకోబడాలని సలహాలు ఇవ్వకుము. వాస్తవంతో కూడిన ఈ ప్రసంగం అన్సార్‌లపై చాలా ప్రభావం చూపినది. ఆ తరువాత హజ్రత్ బషీర్ బిన్ సఅద ఈ అనుచరుడుని గూర్చియే ప్రస్తావించబడుచున్నది. లేచి నిలబడి అన్సార్‌లను ఉద్దేశించి ఇలా ప్రసంగించిరి. ఓ అన్సార్‌లారా!. దేవుని ప్రమాణం!. అన్యారాధులతో జిహాద్ చేయుటలో, ధర్మ పటిష్టతలో ముఅజిర్‌ల కన్న మనకే అధిక ప్రాధాన్యత గలదు. ఇది మనం కేవలం అల్లాహ్ ప్రీతి కొరకు, అతని ప్రవక్త విధేయతలో, మన ఆత్మ సంస్కరణ కొరకై చేశాము. ఇప్పుడు మనం గర్వమును, ఘనతను ప్రదర్శించుకోవడం, ధార్మిక సేవకు ఫలితముగా ప్రాపంచికపు రంగుగల ఇలాంటి అధికారంను కోరడం మనకు శ్రేయస్సుకరం కాదు. మన ప్రతిఫలం అల్లాహ్ సన్నిదిలో గలదు. అతడే మనకు సరిపోవును. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖురైష్‌ల వర్గానికి చెందినవారు. కావున వారే ఈ ఖిలాఫత్‌కు అర్హులు. మనము వారితో పోరాడువారము కాకూడదు. అల్లాహ్ ఇలా చేయకుండును గాకా!. ఓ అన్సార్‌లారా! అల్లాహ్ భీతిని కల్గియుండుము. ముఅజిర్‌లతో విభేదించకుము. ఇలా ప్రసంగించిన తరువాత హజ్రత్ హబ్బాబ్ బిన్ మున్జిర్ అన్సార్‌ల ప్రాధాన్యతను గూర్చి ప్రసంగించసాగిరి. కాని వెంటనే హజ్రత్ ఉమర్ (రజి) పరిస్థితిని అదుపులోకి తీసుకొనిరి. నేను సంక్షిప్తముగా ప్రస్తావించుచున్నాను. హజ్రత్ అబూబకర్ (రజి) హస్తమును తీసుకొని మా బైఅత్ తీసుకొనుమని కోరిరి. వెంటనే హజ్రత్ ఉమర్ (రజి) హజ్రత్ అబూబకర్ (రజి) హస్తముపై బైఅత్ చేసిరి. ఆ తరువాత ఇలా విన్నవించుకొనిరి. ఓ అబూబకర్ (రజి)! రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మిమ్ము నమాజ్ చదువించమని ఆదేశించేవారు. కావున మీరు అల్లాహ్ ఖలీఫా. మా అందరి కన్న నీవే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు అత్యంత ప్రీతి పాత్రుడవు. అందుకే మేము నీ బైఅత్ చేయుచున్నాము. హజ్రత్ ఉమర్ (రజి) బైఅత్ చేసిన వెంటనే హజ్రత్ అబూ ఉబైదహ్ బిన్ జరాహ్ (రజి) బైఅత్ చేసిరి. ఆ తరువాత అన్సార్‌లో నుండి హజ్రత్ బషీర్ బిన్ సఅద (రజి) క్షణం ఆలస్యం చేయకుండా బైఅత్ చేసినారు. ఆ తరువాత హజ్రత్ జైద్ బిన్ సాబిత్ అన్సారి (రజి) బైఅత్ చేసిరి. ఆ తరువాత హజ్రత్ అబూబకర్ (రజి) హస్తమును గట్టిగా పట్టుకొని అన్సార్‌లను ఉద్దేశించి ప్రసంగించిరి. వారిని కూడ హజ్రత్ అబూబకర్ (రజి) హస్తముపై బైఅత్ చేయమని ప్రోత్సహించడం జరిగింది. ఫలితముగా అన్సార్‌లు కూడ హజ్రత్ అబూబకర్(రజి) హస్తముపై బైఅత్ చేసిరి. (అల్ కామిల్ ఫిత్తారీఖ్ సంపుటి 2, పుట 193, హదీస్ అస్సఖీఫతు వ ఖిలాఫత్ అబి బకర్ (రజి) వ అర్‌జావు, ప్రచురణ దారుల్ కుతుబుల& ఇల్మియత్ బెహ్‌రూత్ 2006)(సీరతుల్ హల్బియ, సంపుటి 3, పుట 506, బాబ్ యజ్‌కురు ఫిహి మదత్ మర్జా... దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2002). ఈ బైఅత్‌యే ఇస్లామీ లెటరేచర్స్‌లో బైఅత్ సఖీఫా మరియు బైఅతే ఖాస్సా పేరుతో ప్రఖ్యాతి గాంచినది. (తారీఖ్ అల్ ఖులఫా అర్రాషిదీన్, ముహమ్మద్ సుహైల్ తఖూష్, పుట 22, 367, ప్రచురణ దారుల్ నఫాయిస్ బెహ్‌రూత్ 2011).

హజ్రత్ అబూ మసూద్ అన్సారి (రజి)ఇట్లు ఉల్లేఖించిరి. ఒకసారి మేము సాద్ బిన్ ఉబాదహ్ (రజి) సభలో యుండగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మా వద్దకు వచ్చిరి. హజ్రత్ బషీర్ బిన్ సఅద (రజి) వారి సన్నిదికి చేరుకొని "మీపై దురూద్ పంపాలని అల్లాహ్ తఆలా మమ్ములను ఆదేశించెను. మేము మీపై దురూద్ ఎలా పంపాలి" అని సందేహమడిగిరి. ఉల్లేకుడు ఈ విధముగా తెలిపెను. ఈ ప్రశ్న అడిగిన తర్వాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మౌనముగా యుండిరి. చాలా సమయం వరకు మౌనంగానే యుండిరి. చివరికి మేము హుజూర్(స)ను ఈ ప్రశ్న అడగకుంటే బాగుండునని భావించితిమి. అనంతరం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు పంపగలరని అనిరి.

اللهم صل على محمد وعلىٰ اٰل محمد كما صليت علىٰ اٰل ابراهيم وبارك علىٰ محمد وعلىٰ اٰل محمد كما باركت علىٰ اٰل ابراهيم فى العالمين انك حميد مجيد

సలాం ఎలా పంపాలో మీకు తెలిసిన విషయమే.

اللهم صل على محمد وعلىٰ اٰل محمد وبارك وسلم انك حميد مجيد

నేను ఇక్కడే ఈ అనుచరుల ప్రస్తావనను ఆపుచున్నాను. నేను ఒక విషయములో దుఆ చేయగలరని కూడ చెప్పదలచితిని. కొన్ని రోజుల క్రితం బంగ్లాదేశములో జల్సా సాలాన కొరకు అన్ని రకాల ఏర్పాట్లు కొనసాగు చుండెను. అహ్మద్ నగర్ అనే పట్టణంలోని ఒక క్రొత్త ప్రదేశంలో జల్సా ఏర్పాట్లు చేయుచుండిరి. ఉలమాలు (వీరిని పేరు గాంచిన ఉలమాలు అనాలి) మరియు కొందరు అల్లరిమూకలు చాలా అల్లరులు సృష్టించారు. జల్సాను అడ్డుకోవాలని ప్రభుత్వానికి వినతిపత్రంను ఇవ్వడం జరిగింది. ప్రభుత్వం వాని విన్నపంను తిరస్కరించినందుకు కొందరు దుండగులు అహ్మదీయుల గృహములు, దుకాణములు మొదలగు వాటిపై దాడి చేసిరి. కొన్ని గృహములను దహనము చేశారు, కొన్ని దుకాణాలను దోచుకొని, దహనం చేశారు. కొందరు అహ్మదీయులు గాయాలపాలైనారు. అక్కడి పరిస్థితులు చక్కబడుటకు అల్లాహ్ తఆలాతో దుఆ చేయగలరు. క్షతగాత్రులైన వారికి అల్లాహ్ తఆలా త్వరగా ఆరోగ్యము ప్రసాదించాలని దుఆ చేయగలరు. వారి నష్టములను కూడ పూర్తి చేయుగాక! తరువాత ఎప్పుడు జల్సా తేదీలు ప్రకటించబడినను అక్కడ వారు శాంతియుతంగా సభ నిర్వహించుకొందురు గాక!

నమాజుల తర్వాత నేను ఒక పరోక్ష అంత్యక్రియ ప్రార్థన కూడ చదివింతును. ఇది గౌ॥ మర్యమ్ సిద్ధీఖ దున్యాపూర్, పాకిస్తాన్ గారిది. వీరు లయీఖ్ అహ్మద్ ముష్తాఖ్ ముబల్లిఫ్ ఇంచార్జి సురినామే,దక్షిణ అమెరికా గారి తల్లి గారు కాగా, షేఖ్ ముజఫ్ఫర్ అహ్మద్ గారి సతీమణి. 1 ఫిబ్రవరి తేదీన 74 సం॥ల వయసులో వీరు మృతి చెందిరి. انا للہ وانا الیہ راجعون

వీరి కుటుంబంలో అహ్మదియ్యత్ వీరి తాతా గారు షేక్ ముహమ్మద్ సుల్తాన్ సాహెబ్ గారి ద్వారా వ్యాపించినది. వీరి తాతాగారు 1897లో 24 సంవత్సరముల వయస్సులో బైఅత్ చేయు భాగ్యమును పొందినారు. కీ॥శే॥ వారి వివాహం ఆగష్టు 29 1964లో జరిగింది. జీవిత మంతయు ఒక ఆదర్శప్రాయమైన భార్యగా నడుచుకున్నారు. పరిమిత ఆదయంలో తెల్లటి వస్త్రములు ధరిస్తూ, కేవలం తమ కుటుంబమును పోషించడమే కాకుండా తమ మరుదుల, ఆడపడుచుల మంచి చెడులను చూసుకుంటు వారికి వివాహం జరిపించినారు. ఎల్లప్పుడు తమ సౌఖ్యము కంటే ఇతరుల సౌఖ్యమునకు అధిక ప్రాధాన్యత నిచ్చేవారు. నమాజ్‌లు, ఉపవాసాలు క్రమం తప్పకుండా పాటించేవారు, సల్పేవారు. దుఆలు చేయు అలవాటు గలవారు. సాధారణ మనస్థత్వం గలవారు. అందరితో కలసిమెలసి ఉండేవారు. న్యాయబద్ధత గలవారు. నిరాడంబర జీవితం, పుణ్యము, వినమ్రతల మహిళ. క్రమం తప్ప కుండా పవిత్ర ఖుర్‌ఆన్ పారాయణం చేయువారు. ఎంతో మంది అహ్మదీయులు, అహ్మదీయేతరులకు పవిత్ర ఖుర్‌ఆన్ నేర్పించు భాగ్యమును పొందినారు. పవిత్ర ఖుర్‌ఆన్ పట్ల చాలా ప్రేమా ఉండేది. తన ఒక కుమార్తే, ఇద్దరు కుమారులను తమ స్వంత ఖర్చులతో హాఫిజ్‌లను పిలిపించి వారిని హాఫిజ్‌లను చేయించినారు.

దున్యాపూర్‌లో సదర్ లజ్నాగా కాకుండా సెక్రటరి మాల్, సెక్రటరి ఇషాఅత్‌గా కూడ సేవలందించారు. ఖిలాఫత్ పట్ల చాలా అభిమానంను కల్గి ఉండేవారు. క్రీ॥శే॥ వారు వసియ్యత్ వ్యవస్థలో చేరినారు. వీరు తమ భర్తను, ఇద్దరు కుమార్తేలను, ఐదుగురు కుమారులను జ్ఞాపకార్థంగా వదిలినారు. వీరి ఇద్దరు కుమారులు జీవిత సమర్పితులు. ముందుగా తెల్పినట్లు లైయీక్ అహ్మద్ ముష్తాఖ్ గారు దక్షణ అమెరికాలోని సురినామే జమాఅత్‌లో ముభల్లిఘ్ ఇంచార్జ్‌గా బాధ్యతలు చేపట్టుచున్నారు. తల్లి మృతి చెందినప్పటికి వీరు పాకిస్తాన్‌కు వెళ్ళలేక పోయారు. వీరి రెండవ కుమారుడు ముహమ్మద్ వలీద్ అహ్మద్ పాకిస్తాన్‌లో మురబ్బి సిల్‌సిలగా బాధ్యతలు చేపట్టు చున్నారు. వీరి ఒక అల్లుడు ముజఫ్ఫర్ అహ్మద్ ఖాలిద్ మురబ్బి సిల్‌సిలా పాకిస్తాన్‌గా రబ్వాలో ఇస్లాహ్ వ ఇర్షాద్ మర్కజీయా కార్యాలయంలో సేవలందిస్తున్నారు. వారిని అల్లాహ్ తఆలా క్షమించుగాకా!, కరుణించుగాకా!, వారి స్థాయి అంతస్థులు పెరగాలని దుఆ చేసిరి. వారి పుణ్యములను వారి పిల్లలు కొనసాగింతురు గాక! వారి దుఆలను తమ పిల్లల మేలు కొరకు ఆమోదించుగాక! (ఆమీన్).

| హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఉపదేశములు | "మీకు ఇహలోక పరలోక సాఫల్యము కలగాలని, ప్రజల హృదయాలను జయించాలని మీరు ఆశించుచున్నచో పవిత్రతను ఆచరించుము. తమను తాము చక్కదిద్దుకొని ఇతరులకు ఆదర్శముగా నిలువగలరు. అప్పుడు మీరు సఫలమగుదురు." (ఖుత్బా జుమా 1 జనవరి 216) |
|---|---|

దుఆ ఆశించువారు: దర్గా , జమాఅత్ అహ్మదియ్య విశాఖపట్నం. (ఆంధ్ర ప్రదేశ్)

| **ఇమామ్ వాఖ్యములు** | **"ముస్లిములు పవిత్ర ఖుర్‌ఆన్‌ను సంపూర్ణముగా ఆచరించనంత వరకు వారెలాంటి అభివృద్ధి సా ధించరు"** **(మల్ఫూజాత్ సంపుటి 4 పుట 379)** |
|---|---|

దుఆ ఆశించువారు: మహ్‌మూద్ అహ్మద్ బాబు, అమీర్ జిల్లా మహ్‌బూబ్ నగర్ (తెలంగాణ)

# జుమా ప్రసంగము

ఈ రోజులలో వివిధ జమాఅత్‌లలో ముస్లిహ్ మౌవూద్ రోజును పురస్కరించుకొని అనగా  అల్లాహ్ తఆలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంనకు ఒక వాగ్దాత కుమారున్ని అందించెదను అనే వార్త కల్గియున్న భవిష్యవాణిని ఆధారం చేసుకొని సభలు నిర్వహించ బడుచున్నవి.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెల్పినట్లుగా ఏదో ఒక సామాన్యమైన ఆత్మను కోరలేదు. ఒక సంకేతమును కోరడం జరిగింది. అందుకు సమాధానంగా అనేక విశిష్టతలు గల కుమారుని జననంను గురించి అల్లాహ్ తఆలా వార్తనందించెను. దీర్ఘ ఆయుష్షు పొందు, చాలా వివేకము, విజ్ఞత గల, అద్భుత వైభవము, గొప్ప స్థాయి, అంతస్థులు పొందు మహా గొప్ప కుమారుని గురించి వార్త అందించబడెను. జాతులు అతనిచే శుభములు పొందును. అతడు బాహ్యాంతర విద్యలతో పూరించబడును. దైవ శాసనము అనగా పవిత్ర ఖుర్ఆన్ ఘనత, ఆంతర్య జ్ఞానము అతనికి ప్రసాదించబడును. ఈ దైవ ప్రసాదిత జ్ఞానము వలన అతడు పవిత్ర ఖుర్ఆన్‌నకు గొప్ప సేవలందించు అనుగ్రహము పొందును. తద్వారా దైవ శాసన స్థాయి ప్రపంచమునకు తెలిసిపోవును. అతడు ఖైదీలకు ఊరట కల్పించును. అప్పుడు ప్రపంచములో విధ్వంసమేర్పడును. అనగా అతని జీవితములో ప్రపంచ యుద్ధములు సంభవించును. అవి ప్రపంచమును దహనం చేయును. అతడు భూమి అంచుల వరకు ఖ్యాతి గడించును.”

ఈ కాలములో వారు చేసిన ధార్మిక సేవలు, వారి ఉత్సాహము, వివేకము, ఆధ్యాత్మిక పెరుగుదలను చూచి “అతడు వేగంగా పెరుగును” అను భవిష్యవాణి పదాలు వారి పట్ల పూర్తి అగుచున్నట్లు వారే అందకు అర్హులని కనిపించుచుండెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కూడ ఇదే ధార్మిక ఉత్సాహమును చూచిరి. ఒక సందర్భములో వారి(అ)ట్లనిరి. మహ్మూద్‌లో కనిపించుచున్న ధార్మిక ఉత్సాహము వలన అతని కొరకు కొన్ని సార్లు నేను దుఆ చేస్తాను.”

వారు మరల రోధించునట్టి మరొక సందర్భము కూడ గలదు. ఆ సందర్భమును విన్నచో పెద్దలు కూడ ఆశ్చర్యమును వ్యక్తపర్చుదురు. ఎలాంటి బాధ లేకున్నను అంతగా రోధించే వ్యక్తిత్వం గల వారిని చూసినచో ఈ బాలునికి ఏమైంది?, రాత్రి వేళ మేల్కొనుచు రాహస్యముగా నమాజ్‌లు చేస్తూ తన పోషకుని సన్నిదిలో కన్నీలు పెట్టుకుంటూ తమ అమాయక కన్నీటితో సజ్దా ప్రదేశాన్ని తడుపుతూ ఉండవలసిన అవసరం ఏమి వచ్చింది?. అని పెద్దలు కూడ ఆశ్చర్యమును వ్యక్తపర్చుదురు.

**సయ్యద్నా అమీరుల్ ముమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 22 ఫిబ్రవరి 2019 ( 22 తబ్‌లీఘ్ 1398 హి.ష) తేదీన బైతుల్ ఫుతుహ్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَ رَسُوْلُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ۔

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ۔

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ۔

ఈ రోజులలో వివిధ జమాఅత్‌లలో ముస్లిహ్ మౌవూద్ రోజును పురస్కరించుకొని అనగా  అల్లాహ్ తఆలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంనకు ఒక వాగ్దాత కుమారున్ని అందించెదను అనే వార్త కల్గియున్న భవిష్యవాణిని ఆధారం చేసుకొని సభలు నిర్వహించ బడుచున్నవి. ఆ కుమారునికి ప్రత్యేక విశిష్టతలు ప్రసాదించబడునని కూడ అల్లాహ్ తఆలా తెలిపెను. అతడు ధార్మిక సేవకుడగును. దీర్ఘ ఆయుష్షను పొందును. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం లక్ష్యసాధనను పూర్తి చేయును. 20 ఫిబ్రవరి 1886 తేదీన ఈ భవిష్యవాణి చేయబడెను. అల్లాహ్ తఆలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంనకు సహకరించినాడనుటకు, మరియు  వారి సత్యతకు ఈ భవిష్యవాణి ఒక గొప్ప సాక్ష్యము. ఆ బాలుడు నిర్ణయించబడిన సమయానికే అనగా 12 జనవరి 1889 తేదీన జన్మించెను. ఆ బాలునికి మిర్జా బషీరొద్దీన్ మహ్మూద్ అహ్మద్ అని నామకరణం చేయడమైనది. హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ అవ్వల్ పరమపదించిన తర్వాత అల్లాహ్ తఆలా వీరిని ఖలీఫాగా నియమించెను.

ఇప్పుడు నేను హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ అనుహు గారి కొన్ని జీవిత ఘట్టాలను, వారే ఆ భవిష్యవాణికి అర్హులైన వారని నిర్ధారించే కొన్ని కథనాలను మీ ముందు ప్రస్తావించెదను. కాని అంతకన్న ముందు ఈ భవిష్యవాణి ప్రాముఖ్యత, నిజాయితిలను గూర్చి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం చేసిన ఉపదేశములను  మీ ముందు ప్రవేశపెట్టుచున్నాను. ఈ భవిష్యవాణి కేవలం ఒక కుమారుడికి సంబంధించినది మాత్రమే కాదు. ఇదొక ఒక అద్భుత ఆధ్యాత్మిక విప్లవమునకు నాంది పలుకబోవుచున్న ఒక గొప్ప కుమారుని జననంను గురించి చేయబడిన ఈ భవిష్యవాణి ఇది. ఈ అంశంలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమపై ఆరోపణలు సంధించు వారికి ఇచ్చినటువంటి సమాధానాలను నేను  మీముందు వినిపిస్తాను. వాటిని వారి (అ) పదాలలో చదివి వినిపించెదను.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు తెల్పిరి. “ఇక్కడ కన్నులు తెరచి చూడదలచిన దేమనగా ఇది కేవలం భవిష్యవాణి మాత్రమే కాదని, కనికరము గల అల్లాహ్, కరుణామయుడు, దయాసాగరుడైన మన ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం సత్యము, వైభవమును బహిర్గతపరచుటకు దీనిని ఒక ఆకాశ సంకేతముగా చూపెను. వాస్తవానికి ఈ సంకేతము ఒక చనిపోయిన వారికి ప్రాణం పోయడం కన్న వంద రెట్లు ఎక్కువైనది,  గొప్పది, ఉన్నతమైనది, పరిపూర్ణమైనది, అద్భుతమైనది, సంపూర్ణమైనది. ఎందుకనగా శవమునకు  ప్రాణం పోయడంలోని  వాస్తవమేమనగా అల్లాహ్ తఆలా ఆస్థానములో దుఆ చేసి ఒక ఆత్మను తిరిగి రప్పించుటయే అగును. హజ్రత్ మసీహ్  మరియు ఇతర ప్రవక్తలు కూడ ఇలా చనిపోయిన వారిని మరల బ్రతికించినట్లు బైబిల్‌లో లిఖించబడినది. మన వ్యతిరేకులకు ఇందుకు కావలసిన ఆధారములు అధికముగా లభించును. న్యాయబద్ధముగా చూసినచో, ఆలోచనల పరంగా, ఆధారాల పరంగా చూసినను అలా బ్రతికించిన వారు  కేవలం కొన్ని నిమిషాల వరకు మాత్రమే జీవించి ఉంటారు. మరల వారు తమ బంధువులను రెట్టింపు దు:ఖమునకు గురి చేసి ఈ ప్రపంచములో నుండి వెళ్ళిపోవుదురు. అలాంటి వారు ప్రపంచమునకు వచ్చినచో వారితో ప్రపంచానికి ఎలాంటి లాభము ఉండదు, స్వయముగా వారికి కూడ ఎలాంటి సుఖ శాంతులు లభించవు. వారి బంధువులకు కూడ స్వచ్ఛమైన ఆనందము లభించదు. కావున ఒకవేళ హజ్రత్ మసీహ్ అలైహిస్సలాం దుఆల వలన ఏ ఆత్మ అయినా తిరిగి వచ్చినచో  వాస్తవానికి అలాంటి ఆత్మ వచ్చినను, రాకున్నను సమానమే అగును. ఒకవేళ ఆ ఆత్మ తిరిగి వచ్చి చాలా సంవత్సరముల వరకు శరీరంలో ఉన్నచో అట్టి అసమర్థ ఆత్మ వలన ఒక ప్రాపంచిక, దుష్టస్వభావం కలిగి ప్రజలలో ఒకడిగా ఉన్నటు వంటి ఒక వ్యక్తికి ఎలాంటి లాభంను చేకూర్చగలదు. కాని ఈ ఇచట మాత్రం .......  ” వారు (అ) భవిష్యవాణిని గూర్చి తెల్పుచున్నారు. ఒకవేళ గతంలో ప్రవక్తల ఆత్మలు తిరిగి వచ్చినచో లేదా ఒక మృతిని శరీరంలోకి  ఆత్మ తిరిగి వచ్చినచో  అది కేవలం తాత్కాలికము మాత్రమే. వారందరు కేవలం ఒక సాధారణ వ్యక్తులుగానే ఉండేవారు. కాని వారు (అ) ఇట్లు తెల్పిరి. “......ఈ విషయములో దైవానుగ్రహంతో, ఉపకారంతో  హజ్రత్ ఖాతముల్ అన్బియా సల్లల్లాహు అలైహి వసల్లం శుభముతో దయామయుడు, పరమకారుణ్యమూర్తి అయిన అల్లాహ్ తఆలా నా దుఆలను స్వీకరించి ఒక శుభకరమైన ఆత్మను నాకు ప్రసాదించునని వాగ్దానము చేసెను. ఫలితముగా ఆ ఆత్మ బాహ్యాంతర శుభములు ప్రపంచమంతటా వ్యాపిచెందును. కావున చూడడానికి ఈ సంకేతము మరణించిన వారికి ప్రాణం పోసిన దానితో సమానముగా కనిపించినను కాని పరిశీలన దృష్టితో

చూసినచో మృతులకు జీవం పోసిన దాని కన్న ఎన్నో రెట్లు గొప్పది. మృతుని ఆత్మ కూడ దుఆ వలన తిరిగి వస్తుంది. కావున ఇక్కడ కూడ దుఆలతోనే ఒక ఆత్మను యాచించడం జరిగింది. ” వారు (అ) ఇట్లనిరి. బాలుని కొరకు దుఆ చేయడం జరిగింది. ఆ దుఆలతోనే ఒక ఆత్మను యాచించడం జరిగింది. “ కాని ఆ ఆత్మకు ఈ ఆత్మకు లక్షల మైళ్ళ వ్యత్యాసం గలదు. ముసల్మానులలో అంతర్గతముగా భ్రష్టత్వమును స్వీకరించిన వారికి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అద్భుతాల వెలుగులను చూసినచో ఆనందం కలుగదు. ఇలా ఎందుకు జరిగింది?. అని బాధ పడుతుంటారు. ” (మజ్మూఅ ఇస్తిహారాత్ సంపుటి 1, పుట 114-115 ఇష్తిహారాత్ వాజిబుల్ ఇజ్‌హార్ 22 మార్చి 1886).

తబ్లీఘ్ రిసాలత్‌లో వారు (అ) ఇట్లు తెల్పిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెల్పినట్లుగా ఏదో ఒక సామాన్యమైన ఆత్మను కోరలేదు. ఒక సంకేతమును కోరడం జరిగింది. అందుకు సమాధానంగా అనేక విశిష్టతలు గల కుమారుని జననంను గురించి అల్లాహ్ తఆలా వార్తనందించెను. దీర్ఘ ఆయుష్షు పొందు, చాలా వివేకము, విజ్ఞత గల, అద్భుత వైభవము, గొప్ప స్థాయి, అంతస్థులు పొందు మహా గొప్ప కుమారుని గురించి వార్త అందించబడెను. జాతులు అతనిచే శుభములు పొందును. అతడు బాహ్యాంతర విద్యలతో పూరించబడును. దైవ శాసనము అనగా పవిత్ర ఖుర్‌ఆన్ ఘనత, ఆంతర్య జ్ఞానము అతనికి ప్రసాదించబడును. ఈ దైవ ప్రసాదిత జ్ఞానము వలన అతడు పవిత్ర ఖుర్‌ఆన్‌నకు గొప్ప సేవలందించు అనుగ్రహము పొందును. తద్వారా దైవ శాసన స్థాయి ప్రపంచమునకు తెలిసిపోవును. అతడు ఖైదీలకు ఊరట కల్పించును. అప్పుడు ప్రపంచములో విధ్వంసమేర్పడును. అనగా అతని జీవితములో ప్రపంచ యుద్ధములు సంభవించును. అవి ప్రపంచమును దహనం చేయును. అతడు భూమి అంచుల వరకు ఖ్యాతి గడించును.” (సవానే ఫజలే ఉమర్ (రజి) సంపుటి 1, పుట 53-54).

మనము చూసినచో హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (రజి) కాలంలోనే అంతర్జాతీయ వినాశకాలు ప్రపంచ యుద్ధముల రూపంలో బహిర్గతమయ్యాయి. పెద్ద పెద్దవి రెండు ప్రపంచ యుద్ధాలు సంభవించినవి. మరల వారు ఖ్యాతి గడించు అంశంను చూసినచో వారు తమ జీవితంలో నూతన మిషన్ హౌజ్‌లు, ప్రచార కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రపంచ నలుమూలలలో ఇస్లాం సందేశంను అందించి భూమి అంచుల వరకు ఖ్యాతిని గడించిరి. ఈ భవిష్యవాణి ప్రకారంగా చూసినచో ఈ పరంపర నేటికి కొనసాగుతూనే ఉంది. ఇప్పుడు నేను ముందుగా తెల్పినట్లు హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (రజి) జీవిత చరిత్రలోని కొన్ని అంశాలను గూర్చి మీ ముందు ప్రస్తావించెదను.

వారి విద్యాభ్యాసము గుర్చి చూసినచో, పవిత్ర ఖుర్‌ఆన్ అనువాద రహితముగా చదివిన తర్వాత వారు పాఠశాలలో చేరి సంప్రదాయ విద్యాభ్యాసము చేయు అనుగ్రహమును పొందిరి. ఇంటి వద్ద కూడ ఉపాధ్యాయులచే ఉర్దు, ఆంగ్లము గురించి ప్రత్యేక తరగతుల ద్వారా విద్యనభ్యసించిరి. ఇందుకోసం పీర్ మన్జూర్ అహ్మద్ రజియల్లాహు తాలా అనుహు గారు కొంత కాలం వారికి ఉర్దు బోధించిరి. అనగా ఇంటి వద్ద ప్రత్యేక తరగతులు బోధించుటకు నియమించిన ఉపాధ్యాయులలో పీర్ మన్జూర్ అహ్మద్ గారు ఒకరు. వీరు చాలా కాలం వరకు ఉర్దును బోధించిరి. కొంత కాలం వరకు మౌల్వీ షేర్ అలీ రజియల్లాహు గారు వారికి ఆంగ్ల పాఠములు కూడ బోధించిరి. కాని ఈ తరగతులన్ని ఏ ప్రాంతములో ఏ పరిస్థితులలో బోధించబడ్డాయో తెల్పుతూ హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబేహ్ రహ్మహుల్లాహు తాలా ఫజలే ఉమర్ చరిత్రను వ్రాసిన సందర్భములో ఈ విధముగా తెల్పిరి. ఇది కూడ ఒక అద్భుతము. విద్యభ్యాసము ఏ విధముగా కొనసాగుచుండెనో స్వయముగా హజ్రత్ సాహెబ్జాదా మిర్జా మహమూద్ అహ్మద్ గారి పదాలలో విన్నచో ఇంకా బాగుండును. మనం హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ పదాలలోనే విందాము. వారిట్లు వ్రాసిరి. “నా విద్యాభ్యాస విషయంలో హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ అవ్వల్ రజియల్లాహు అన్‌హు గారు అందరికంటే ఎక్కువ ఉపకారము చేసిరి. వారు వైద్యులైనందున నేను పుస్తకమును ఎక్కువ సమయం చూడలేనని వారికి తెలిసియుండెను. కావున వారు అవలంభించిన పద్ధతి ఏమనగా నన్ను వారు తమ వద్ద కూర్చోబెట్టుకొని మియా నేను చదువుతాను, నీవు వినమని నాతో అనేవారు. దీనికి కారణమేమనగా బాల్యములో నా కనులలో గడ్డలైనవి. వరుసగా 3,4 సంవత్సరములు నా కనులు మండుచుండేవి. ఈ గడ్డల వలన నా చూపు శాశ్వతంగా పోవునని వైద్యులు కూడ చెప్పిరి. అందుకని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం నా ఆరోగ్యము కోసం ప్రత్యేకించి దుఆలు చేయడం ప్రారంభించిరి. పైగా వారు (అ) ఉపవాసములు కూడ ఉండేవారు. ఆ సమయంలో వారు (అ) ఎన్ని ఉపవాసాలు ఉన్నారో నాకు ఖచ్చితముగా గుర్తుకు లేదు. బహుశా మూడు లేదా ఏడు ఉపవాసాలు వారు (అ) ఉండవచ్చును. వారు చివరి ఉపవాసమును వారు (అ) విడిచి పెట్టు సమయంలో అనగా వారు ఇఫ్తార్ చేయుసమయంలో ఏదో ఒక పదార్థంను వారు తమ నోటిలో వేసుకొనిరి. ఒక్కసారిగా నేను కన్నులు తెరచి చూడసాగాను. నాకు కనిపిస్తుందని కూడ నేను అరిచాను. కాని ఈ వ్యాధి ముదిరినందున, వరుసగా ఈ వ్యాధి తిరగబడినందున నా ఒక కన్ను చూపు పూర్తిగా తగ్గిపోయినది. ఇందువల్లనే నా ఎడమ కన్నులో చూపు లేదు. నేను దారి చూడగలను కాని పుస్తకము చదవలేను. రెండు మూడు ఫీట్ల దూరంలో ఎవరైన తెలసిన వారు కూర్చొని ఉన్నచో వారిని నేను చూడగానే గుర్తుపట్టగలను. కాని పరిచయం లేని వ్యక్తి ఎవరైన కూర్చొని యున్నచో అతనిని గుర్తించడం చాలా కష్టమవుతుంది. కేవలం కుడి కన్ను మాత్రం పనిచేయుచున్నది. అయినా కూడ అందులో గడ్డలు ఉన్నాయి. అవి ఎంతగా బాధిస్తాయనగా ఎన్నో రాత్రులు నేను నిద్రపోకుండా గడిపాను. నా చదువు నా ఇష్టాను సారంగా కొనసాగుతుందని, ఇతడు ఎంతవరకు చదువ దలచినచో అంత వరకే చదువించడం, ఒకవేళ చదవలేని స్థితి ఏర్పడినచో అతనిపై ఒత్తడి చేయకుము. ఎందుకనగా ఇతని ఆరోగ్యం చదువుకునేంత భారంను మోయలేదని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఉపాధ్యాయులకు ముందే తెలియజేసినారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం పదే పదే నాతో ఇట్లనేవారు. నువ్వు పవిత్ర ఖుర్‌ఆన్ అనువాదము, బుఖారి హజ్రత్ మౌల్వీ గారితో చదువుకొనుము. వైద్యము మన వంశ వృత్తి అయినందున కొంచెం వైద్యము కూడ చదువుకో అని వారు నాకు చెప్పియుండిరి.”. వారిట్లనిరి. “మాస్టర్ ఫఖీరుల్లాహ్ గారు మాకు గణితము బోధించేవారు. పిల్లలకు బోధించుటకు వారు బోర్డుపై ప్రశ్నలకు సమాధానాలు చెప్పేవారు. కాని నాకు చూపు తక్కువగా ఉండడం వలన అవి నాకు కనిపించేవి కావు. ఎందుకనగా నా చూపుకన్న దూరంగా బోర్డు ఉండేది. పైగా నేను చాలా సేపు కేవలం బోర్డునే చూసుకుంటూ ఉండాలంటే అదికూడ సాధ్యమయ్యేది కాదు. ఎందుకనగా కన్నులు ఇబ్బందికి గురి అయ్యేవి. అందుకోసం నేను క్లాస్‌లో కూర్చోవడంను వృదా అని భావించేవాడిని. ఇష్టం వచ్చినప్పుడు స్కూల్‌కు వెళ్ళేవాడిని, ఇష్టం వచ్చినప్పుడు స్కూల్ వదిలిసేవాడిని. ఈ క్రమంలోనే మాస్టర్ ఫఖీరుల్లాహ్ గారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సం వద్దకు వచ్చి హుజూర్! ఇతడు బొత్తిగా చదవడం లేదు, పాఠశాలకు క్రమంగా రావడం లేదని నా గురించి ఫిర్యాదు చేసిరి. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజి. ఇంకా ఇట్లనిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సం వద్దకు మాస్టర్ గారు వచ్చి ఈ ఫిర్యాదు చేసినప్పుడు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సం ఇప్పుడు ఎంత కోపము చేస్తారోనని భయపడి నేను దాక్కొంటిని. కాని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సం ఈ ఫిర్యాదు విని ఇట్లనిరి. మీరు బాలుని బాగోగులు చూస్తున్నందున మీకు కృతజ్ఞతలు. అప్పుడప్పుడు ఇతడు పాఠశాల వస్తున్నాడని విని నాకు ఆనందము కలుగుచున్నది. ఇతడు అప్పుడప్పుడు పాఠశాల రావడం చాలా మంచి విషయము. ఎందుకనగా ఇతని ఆరోగ్యము వలన ఇతను చదువుకొనుటకు అనర్హుడు. అనంతరం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సం చిరునవ్వుతో ఇట్లనిరి. ఇతనిచే కిరాణ దుకాణము తెరిచే ఉద్దేశము లేదు, అలాంటప్పుడు ఇతనికి గణితము నేర్పించి చేసేదేమిటి? గణితము ఇతనికి వచ్చినా రాకపోయినా ఇబ్బందేమి లేదు. అనంతరం ఇట్లనిరి. రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం లేదా వారి అనుచరులు ఏ గణితము నేర్చుకున్నారు. ఇతడు పాఠశాలకు వచ్చినచో మంచిది. రానిచో ఇతన్ని బలవంతము చేయరాదు. ఇది విని మాస్టర్ గారు తిరిగి వెళ్లిపోయిరి. ఈ వెసులుబాటుతో నేను మరింత అలసటను ప్రదర్శించినాను. కావున పాఠశాలకు పోవడమే మానేసితిని. నెలకొక్కసారి లేదా రెండుసార్లు పోయేవాడిని. ఈ విధంగా నేను చదువుకున్నాను. వాస్తవానికి నా పరిస్థితి మంచిగా లేకుండెను. బాల్యములో కంటి నొప్పితో పాటు కాలేయము కూడ చెడిపోయెను. ఆరు నెలల వరకు వరుసగా నాకు పెసరి పప్పు రసము లేదా ఆకు కూరల రసము త్రాగించేవారు. దీనికి తోడు పిత్తాశయము కూడ పెరిగిపోయెను. నా పిత్తాశయము చోట రెడ్ ఆయొడ్ ఆఫ్ మర్కరితో మర్ధన చేసేవారు. ఇదే విధంగా స్వరంపై కూడ మర్ధన చేసేవారు. ఎందుకనగా నాకు స్వరములో కూడ గడ్డలయ్యేది. సారాంశమేమనగా కనులలో గడ్డలు, కాలేయ వ్యాధితో పాటు జ్వరము ఒకసారి మొదలైనచో ఆరు నెలల వరకు తగ్గేది కాదు. ఇతడు చదువుకున్నంత చదువుకోవడమే మేలు. చదువు గురించి ఇతన్ని బలవంతము చేయరాదని ఉపాధ్యాయులు నిర్ణయించుటను చూచినచో నా విద్య సామర్థత ఏమిటో ప్రతి ఒక్కరు అంచనా వేయవచ్చును.”

మరల ఇట్లనిరి. “ఒకసారి మా తాతాగారు (అమ్మతండ్రి) హజ్రత్ నాసిర్ నవాబ్ రజియల్లాహు అనుహు గారు నాకు ఉర్దు పరీక్ష పెట్టిరి.” హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ గారు ఈ విధముగా వ్రాసిరి,“ ఇప్పటికి నా వ్రాత చాలా గజిబిజిగా ఉంటుంది. ఆ కాలంలో ఇంకా గజిబిజిగా ఉండేది. నేను ఏమి వ్రాసానో వారు అర్థం చేసుకొనుటకు చాలా ప్రయత్నం చేశారు. కాని నా వ్రాతను వారు అర్థం చేసుకోలేక పోయారు. ” నా బాల్యంలో నాతోటి పిల్లల వ్రాత నాకన్న చాలా బాగుండేది. నా వ్రాత కేవలం నా కుమార్తె అయిన అమతుర్రషీద్ వ్రాతను పోలి ఉంటుంది. ఆమే వ్రాసిన దానిని అర్థం చేసుకోలేక ఒకవేళ అమతుర్రషీద్‌యే స్వయముగా ఏమి వ్రాసినదో చదివి వినిపించినచో ఒక రూపాయి బహుమానంను కూడ ప్రకటించాము. అదే పరిస్థితి ఆ కాలంలో నాది కూడ ఉండేది. కొన్ని సార్లు నేను వ్రాసిన దానినే నేను చదువలేక పోయేవాడిని. మీరు సాహెబ్ నా పరీక్ష పేపరును చూడగానే చాలా ఆవేశంనకు లోనై ఎంతో కోపంతో ఇది చదువురాని వారు వ్రాసే వ్రాతలు అని మందలించిరి. వారు చాలా ఆవేశపరులు. ఆ ఆవేశంతోనే వారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వద్దకు చేరుకొనిరి. ఆ సమయంలో నేను కూడ ఇంట్లోనే ఉన్నాను. పైగా వారంటే మొదటి నుండి నాకు భయము ఉండేది.

కావున వారు హ(జ్రత్ మసీహ్‌మౌవూద్ అలైహిస్సలాం వద్దకు ఫిర్యాదు చేయుటకు వచ్చినప్పుడు ఇప్పుడు ఏమి జరుగుతుందో అని చాలా భయం వేసింది. మొత్తానికి మీరు సాహెబ్ గారు వచ్చి హ(జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారితో మహమూద్ చదువు విషయంలో మీరు ఏమాత్రం శ్రద్ధ చూపడం లేదని ఆవేధనను వ్యక్తపర్చిరి. ఆపై ఇట్లనెను. నేను అతనికి ఉర్దులో పరీక్ష పెట్టాను. అతని వ్రాతను చూడండి ఎవరికి కూడ సరిగా అర్థం కావడం లేదు. అంతే ఉత్సామాంతో వారు మరల హ(జ్రత్ మసీహ్ మౌవూద్‌తో ఇట్లనిరి. మీరు ఏమాత్రం శ్రద్ధ చూపడం లేదు. పిల్లవాడి వయస్సు వృధా అవుతున్నది. హ(జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మీర్ సాహెబ్ గారు ఈ విధముగా ఆవేశంతో ఉండడంను చూసి వెంటనే మౌల్వీ సాహెబ్‌ను పిలిపించమని ఆదేశించిరి. హ(జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు ఏదేని సమస్య ఎదురైనచో వెంటనే మౌల్వీ సాహెబ్‌ను అనగా హ(జ్రత్ ఖలీఫతుల్ మసీహ్ అవ్వల్ రజియల్లాహు అనుహును పిలిపించేవారు. హ(జ్రత్ ఖలీఫతుల్ మసీహ్ అవ్వల్ గారు నాపై చాలా ప్రేమను చూపించేవారు. మౌల్వీ సాహెబ్‌గారు వెంటనే వచ్చిరి. అలవాటు ప్రకారం తలను క్రిందికి దించి ఒక ప్రక్కకు నిలబడిరి. హ(జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వారితో ఇట్లనిరి. మౌల్వీ సాహెబ్! నేను మిమ్ములను ఎందుకు పిలిపించాను అంటే మహమూద్ వ్రాసిన వ్రాతను ఎవరు చదువలేక పోవుచున్నారట. కావున అతనిని మళ్ళి పరీక్షించాలని నేను భావిస్తున్నాను అని తెల్పిరి.” వీరు (రజి) మరల ఇట్లనిరి. “ ఆ తరువాత హ(జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పెన్ను తీసుకొని ఒకటి రెండు వరసలు వ్రాసి దానిని చూసి వ్రాయమని నాకు ఇచ్చిరి. హ(జ్రత్ ముస్లేహ్ మౌవూద్ (రజి) ఇట్లనిరి. హ(జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం నాతో తీసుకునే పరీక్ష ఇదియే. నేను ఎంతో జాగ్రతగా దానిని చూస్తు వ్రాసుకుంటు వెళ్ళాను. మొదటిది ఆ వరసలు చాలా పెద్దవి ఏమి కావు. రెండవది నేను చూసి వ్రాయడం. చూసి వ్రాయడం చాలా సులువు. ఎందుకనగా అసలు ముందు ఉంటుంది. అందుకే నేను చాలా నెమ్మదిగా జాగ్రతగా చూసి వ్రాసాను. అలీఫ్ మరియు బ వంటి పదాలు చాలా బాగా వ్రాసాను. హ(జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం నా వ్రాతను చూసి ఇలా అనిరి. మీర్ సాహెబ్ గారి మాటల వలన నాకు చాలా ఆందోళన కల్గింది. వాస్తవానికి ఈ బాలుని వ్రాత నా వ్రాతను పోలి యున్నది. హ(జ్రత్ కలీఫతుల్ మసీహ్ అవ్వల్ (రజి) మొదటి నుండి నాన్ను పొగుడే పనిలో ఉండిరి. కావున వారు కూడ ఇట్లనిరి. హుజూర్ ! మీర్ సాహెబ్ గారు చాలా తొందర పడుతుంటారు. వాస్తవానికి మహమూద్ వ్రాత చాలా బాగుంది.

హ(జ్రత్ ఖలీఫా అవ్వల్ నాతో సదా ఇట్లనేవారు. నీవు స్వయంగా చదువుకొనుటకు నీ ఆరోగ్యము సహకరించదు. కనుక నువ్వు నావద్దకు వచ్చినచో నేను చదువుతాను నువ్వు వినవచ్చును. ఈ విధముగానే వారు చాలా కష్టపడి నాకు మొదట ఖుర్‌ఆన్ నేర్పించిరి. అనంతరం బుఖారి చదివించిరి. వారు నాకు కొద్ది కొద్దిగా ఖుర్‌ఆన్ నేర్పలేదు. వారు అవలంభించిన పద్ధతి ఏమనగా వారు ఖుర్‌ఆన్ చదువుచు అనువాదము కూడ చెప్పేవారు. ఏదైనా అనివార్యమైన విషయము యున్నచో వివరించేవారు. లేనిచో త్వర త్వరగా చదువుతూ పోయేవారు. వారు మూడు నెలల్లో నాకు ఖుర్‌ఆన్ మొత్తం నేర్పించిరి. ఆ తరువాత మధ్య మధ్యలో సెలవులు ఇచ్చేవారు. హ(జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పరమపదించిన తరువాత హ(జ్రత్ ఖలీఫతుల్ మసీహ్ అవ్వల్ (రజి) నాతో ఇట్లనిరి. మియా! కనీసం బుఖారి అయినా నావద్ద పూర్తిగా నేర్చుకొనుము. వాస్తవానికి హ(జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వారి వద్ద ఖుర్‌ఆన్ మరియు బుఖారి నేర్చుకొమ్మని నాకు సూచించిన విషయమును నేను వారితో ముందుగానే చెప్పాను. ఈ క్రమంలోనే నేను హ(జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సజీవంగా ఉన్న కాలం నుండే వారి వద్ద ఖుర్‌ఆన్ మరియు బుఖారి నేర్చుకోవడం ప్రారంభించాను. కాని మధ్య మధ్యలో క్లాసులకు వెళ్ళక పోవడం వలన పూర్తి కాలేకపోయింది. అదే విధముగా హ(జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఆదేశంతోనే నేను వారి వద్ద వైద్య విద్యను కూడ చదువుకున్నాను. ఈ వైద్య విధ్య నేను మరియు మీర్ ఇస్‌హాఖ్ గారు ఒకే రోజు నేర్చుకోవడం ప్రారంభించాము. మరల వారు (రజి) ఇట్లు తెల్పిరి. మీర్ సాహెబ్ చూసిన ఒక పని మా ఇంట్లో చాలా చెప్పుదగినదిగా మారింది. రెండవ రోజు (అనగా మొదటి రోజు పాఠం నేర్చుకున్న తరువాత రోజు) మీర్ ముహమ్మద్ ఇస్‌హాఖ్ (రజి) గారు తమ తల్లి గారితో ఇలా విన్నవించుకొనిరి. అమ్మా జాన్ ఉదయం నన్ను త్వరగా నిద్ర లేపుము. ఎందుకనగా మౌల్వీ గారు వైద్యశాలకు చాలా ఆలస్యముగా వస్తున్నారు. కావున నేను త్వరగా వెళ్ళి రోగులకు మందులు ఇచ్చెదను అని అనిరి. వాస్తవానికి వారు కేవలం ఒక రోజు మాత్రమే వైద్య పాఠం నేర్చుకొనిరి.

మొత్తానికి నేను వారి (రజి) నుండి వైద్య అభ్యాసం కూడ చేశాను, పవిత్ర ఖుర్‌ఆన్ విశ్లేషణ కూడ చదివాను. వారు (రజి) పవిత్ర ఖుర్‌ఆన్ విశ్లేషణను కేవలం రెండు నెలల్లో నాకు నేర్పించిరి. వారు (రజి)నన్ను తమ వద్ద కూర్చోబెట్టుకొని ఒకసారి అర్థ భాగము మరోసారి మొత్తం భాగము అనువాదముతో సహా చదివి వినిపించేవారు. కొన్ని సూక్తులకు వివరణ కూడ చెప్పేవారు. ఇదే విధముగా బుఖారి కూడ రెండు, మూడు నెలల్లో ముగించిరి. వారు (రజి) ఒకసారి రమజాన్ మాసంలో పూర్తి ఖుర్‌ఆన్ పాఠములను బోధించిరి. అందులో నేను కూడ పాల్గొన్నాను. కొన్ని అరబ్బి పత్రికలు కూడ నేను వారి (రజి) ద్వారా చదువడం నేరుకున్నాను. ఈ విధముగా నా విద్యాభ్యాసము కొనసాగెను. కాని నేను నా విద్యాభ్యాసం పూర్తి చేసిన రోజులలోనే అల్లాహ్ తాలా ఒక స్వప్నంను నాకు చూపించెను. ” అది నా విజ్ఞాన అభివృద్ధికి చెందినది. (సవానే ఫజలే ఉమర్ సంపుటి 1, పుట 104–109)

వారి (రజి) విజ్ఞానమును, వారు విద్యను నేర్చుకున్న విధానంను మనము చూసే ఉన్నాము. కాని అల్లాహ్ తఆలా వారికి చదివించినట్లు వారి ఉపన్యాసములు, వారి ప్రసంగములు, వారి రచనలు, వారు చేసిన పవిత్ర ఖుర్‌ఆన్ విశ్లేషణలు సాక్ష్యముగా యున్నవి. నిజానికి ఇది చాలా గొప్ప నిదర్శనం. భవిష్యవాణికి సత్య నిదర్శనం. హ(జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం జీవితములో 1906 సం॥లో జరిగిన జల్స సాలానాలో వారు మొదటి సారి ప్రజల సమక్షములో ఉపన్యాము చేసిరి. వారు చేసిన విజ్ఞాన మరియు వికాసవంతమైన ఉపన్యాసం ప్రజలపై ఎంతటి ప్రభావాన్ని చూపిందో తెలుసుకొనుటకు హ(జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ప్రముఖ అనుచరులు, వక్త, కవి అయినటు వంటి హ(జ్రత్ ఖాజి ముహమ్మద్ జహూరుద్దీన్ అక్మల్ గారి మాటలలో విన్నచో మనకు అర్థమవుతుంది. వారిట్లు తెల్పిరి. “ప్రవక్తృత్వ బురుజుపై గల ప్రకాశవంతమైన నక్షత్రము, సందేశహరునిచే వెలువడిన గొప్ప వ(జ్రము మహ్‌మూద్ సల్లమహుల్లాహ్ గారు అన్యారాధన అనే అంశముపై ప్రసంగించుటకు నిలిచినప్పుడు ఎంత సాహిత్యము ప్రవహించుచుండెనో ఏమి చెప్పగలను. ఇంత చిన్న వయసులో ఇంత పరిపక్వత చెందిన ఆలోచనలు నిజంగా మహిమ కంటే తక్కువేమి కాదు. నా దృష్టిలో ఇది కూడ హుజూర్ అలైహిస్సలాం సత్యమునకు ఒక నిదర్శనము. మసీహ్ అలైహిస్సలాంచే చక్కదిద్దబడిన వ(జ్రము గొప్ప స్థాయికి చేరినదని ఈ ఒక్క ఉపన్యాసం ద్వారనే ఇట్టే అర్థమవుచున్నది. ఆధ్యాత్మిక విశిష్టతల గురించి వారు ఎంతో అద్భుతంగా ప్రసంగించారు.”
(అల్ హఖమ్, జనవరి 10, 1907, జూబ్లీ సంఖ్య 1939) (సవానే ఫజలే ఉమర్ సంపుటి 1, పుట 121–122)

ఈ కాలములో వారు చేసిన ధార్మిక సేవలు, వారి ఉత్సాహము, వివేకము, ఆధ్యాత్మిక పెరుగుదలను చూచి “అతడు వేగంగా పెరుగును” అను భవిష్యవాణి పదాలు వారి పట్ల పూర్తి అగుచున్నట్లు వారే అందకు అర్హులని కనిపించుచుండెను. హ(జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కూడ ఇదే ధార్మిక ఉత్సాహమును చూచిరి. ఒక సందర్భములో వారి(అ)ట్లనిరి. మహ్‌మూద్‌లో కనిపించుచున్న ధార్మిక ఉత్సాహము వలన అతని కొరకు కొన్ని సార్లు నేను దుఆ చేస్తాను.” (తారీఖే అహ్మదియ్యత్ సంపుటి 4, పుట 26).

ఇవి హ(జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పదాలు. నిశ్చయముగా ఏ కుమారుడిని గూర్చి భవిష్యవాణి చేయడం జరిగిందో ఆ కుమారుడు ఇతడే కావాలని, అతనిపై నీ దయానుగ్రహపు వర్షం అధికము కావాలని, అన్ని శుభవార్తలు అతని హక్కులో పూర్తి కావాలని అల్లాహ్ తాలాతో దుఆ చేసి ఉండవచ్చును.

హ(జ్రత్ మిర్జా తాహిర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహ్(రాబె రచించిన జీవిత చరిత్రలో ఒక చోట వారిట్లు వ్రాసిరి. ప్రథమ ఖిలాఫత్ ఆరంభములో హ(జ్రత్ మిర్జా బషీరుద్దీన్ గారి వయసు 19 సం॥లుండెను. హ(జ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ అవ్వల్ రజియల్లాహు అన్‌హు పరమపదించినప్పుడు వారు తమ 26వ సం॥లోకి అడుగుపెట్టిరి. ఈ నవయువకునిగా వారి చేసిన ప్రసంగములు, రచనలోనుండి కొన్నింటిని ఉదాహరణలుగా ప్రవేశపెట్టెదను. వారి ఆలోచనలు, భావాలలో ఒక


**ప్రవచనములు హ(జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం**

“క్రమం తప్పకుండా నమాజులు చదవండి. కొందరు ఒక్క పూట మాత్రమే నమాజ్ చేస్తారు. నమాజులకు మినహాయింపు లేదని వారు గుర్తుంచుకోగలరు. ఎందుకనగా ప్రవక్తలకు కూడ నమాజులు మినహాయించబడలేదు. ఒక హదీసులో ఇట్లు గలదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు ఒక సమూహము వచ్చి నమాజులలో మినహాయింపు కావాలని వేడుకొనిరి. బదులుగా వారిట్లనిరి. ఏ మతములో ఆచరణ లేదో అది వ్యర్థమే. కనుక ఈ విషయమును గట్టిగా గుర్తుంచుకొని అల్లాహ్ తాలా ఆదేశముల ప్రకారము నడుచుకొనుము.” (మల్ఫూజాత్ సంపుటి 1 పుట 263)

దుఆ ఆశించువారు

**SUFI AHMAD** Jama'at Ahmadiyya Penugonda, Dist: West Godawari (Andhra Pradesh)

గొప్ప ఆలోచనాకర్తకు వుండాల్సిన పరిపక్వత వచ్చెను. వారి పదాలు విచిత్రమైన ప్రభావము, వినమ్రత, తియ్యదనము కలిగి వుండేవి. మాటలలో కృత్రిమము కనిపించేది కాదు. రచనలు కూడ అనవసర విషయాలతో పవిత్రముగా యుండేది. ఉపన్యాసము సహజ పద్ధతిలో కొనసాగేది. రచనలో సాహిత్యము ఉప్పొంగేది. ఈ రెండు పవిత్ర ఖుర్ఆన్ విజ్ఞాన, జ్ఞాన నీటితో నిండి మనసు, మెడదును పదును చేసేది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పరమపదించిన తర్వాత 19 సం॥ల వయసులోనే వారు చేసిన మొదటి ఉపన్యాసము గురించి హజ్రత్ మౌల్వీ షేర్ అలి రజియల్లాహు తఆలా ఇట్లనిరి. ఈ వ్యాసములో నేనొక సంఘటన హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాని రజియల్లాహు అన్హు మొదటి ప్రసంగము గురించి చెప్పదలచతిని. వారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పరమపదించిన తర్వాత మొదటి జల్స సాలానాలో ఉపన్యసించిరి. హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని (రజి) అనుహు గారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పరమపదించిన తరువాత నిర్వహించిన మొదటి జల్సా సాలానలో ప్రసంగించిరి. ఈ జల్సా మదర్స అహ్మదియ్య ప్రాంగణములో నిర్వహించబడెను. వేదికపై హుజూర్‌కు కుడి వైపున హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ అవ్వల్ రజియల్లాహు అన్హు ఆసీనులై యుండిరి. ప్రస్తావించ దగ్గ రెండు విషయములు ఈ ఉపన్యాసము గురించి గలవు. మౌల్వీ షేర్ అలీ గారు ఈ విధముగా వ్రాసారు. మొదటి విషయమేమనగా అప్పుడు వారి ధ్వని, వారి పద్ధతి, వారి స్వరము, వారి ఉపన్యాస విధానము పూర్తిగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ధ్వని, ఉపన్యాస పద్ధతితో ఎంతగా పోలియుండెననగా కొద్ది కాలము క్రితమే మాతో దూరమైన హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం జ్ఞాపకమొచ్చిరి. గ్రామోఫోన్ ద్వారా దూరమున్న వ్యక్తి పిలుపు వినిపించినట్లే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ధ్వని వాగ్దత్త కుమారుని పెదవులచే వినిపించుచున్నందున అక్కడున్న సభికులందరు కంటతడి పెట్టిరి. కంటతడిపెట్టిన వారిలో నేను కూడ యుంటిని. ఒకవేళ మానవుని ఆత్మ మరొకరిలో ప్రవేశించునది నిజమే అయినచో ఆ సమయంలోహజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఆత్మ హుజూర్ (రజి)పై అవతరిస్తూ ఉండవచ్చును. తద్వారా ఇతడే నా వాగ్దాత కేమారుడని, ఇతడిని ఒక కరుణామయ సంకేతముగా అనుగ్రహించడం జరిగిందని, అతడు అందచందాలలో నీ పోలికను పోలి ఉండునని తెల్పినట్లు నిరూపిత మవుచుండెను.

రెండవ విషయమేమనగా జీవితాంతం పవిత్ర ఖుర్ఆన్ గురించి గ్రహించిన, పవిత్ర ఖుర్ఆన్ తమ ఆధ్యాత్మిక ఆహారముగా మార్చుకున్న వ్యక్తి అనగా హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ అవ్వల్ ఉపన్యాసము ముగిసిన తర్వాత ఇట్లనిరి. మియా గారు వెలువడించిన విశ్లేషణ నా కొరకు కూడ క్రొత్తగా యుండెను. మౌల్వీ గారు ఇట్లు వ్రాసిరి. ఇది జమాఅత్ సభ్యుల ముందు వారి (రజి) చేసిన మొదటి ఉపన్యాసం, వారు తమ మొదటి ఉపన్యాసంలోనే పవిత్ర ఖుర్ఆన్ యొక్క విజ్ఞాన వివేకములతో నిండి యుండెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పరమపదించిన తరువాత వారు ఈ అశేష విజ్ఞానాన్ని ప్రసంగించిరి. దీనిని గూర్చి ఖుర్ఆన్ విజ్ఞానం గల మహాత్ముడు హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ అవ్వల్ రజియల్లాహు అనుహు వంటి వారు కూడ ఎంతో క్రొత్తగా ఉన్నాయని కూడ అంగీకరించినారు. ఈ విజ్ఞానము ఈ నవయువకునికి ఎవరు నేర్పించినారు. ఈ విజ్ఞానం, వివేకం ఆ కాలంలో ఈ నవ యువకునికి ఎవరు నేర్పించారు. ఖుర్ఆన్‌లో హజ్రత్ యూసుఫ్ అలైహిస్సలాం గురించి తెల్పినవాడే అతనికి నేర్పించెను. وَلَمَّا بَلَغَ أَشُدَّهُ آتَيْنَاهُ حُكْمًا وَعِلْمًا ۚ وَكَذَٰلِكَ نَجْزِي الْمُحْسِنِينَ (యూసుఫ్:23) అనగా "అతడు యుక్త వయస్సునకు చేరినప్పుడు మేమతనికి వివేకము, జ్ఞానము ప్రసాదించితిమి. మేలు చేయువారికి మేము ఈ విధముగనే ప్రతిఫలము నొసంగెదము" అని చెప్పిన అల్లాహ్‌యే నేర్పించెను. వారు సాధారణ వివేకము, విజ్ఞాన విషయములు మాత్రమే చెప్పలేదు. పవిత్ర ఖుర్ఆన్ విభిన్న విజ్ఞానములను వారు వెల్లడించిరి. అల్లాహ్ తఆలా పవిత్ర ఖుర్ఆన్‌లో ఇట్లనెను. لَا يَمَسُّهُ إِلَّا الْمُطَهَّرُونَ అనగా పవిత్రులు తప్ప దానిని ఎవరు ముట్టుకోలేరు. బాల్యపు దశ దాటగానే పవిత్ర ఖుర్ఆన్ నూతన, మహిమాన్విత విజ్ఞానములను ప్రజల ముందు చెప్పడం మొదలు పెట్టిరి. బాల్యమును కూడ అల్లాహ్ తఆలా ప్రత్యేక శిక్షణలో వారు గడిపినారని, బాల్యము నుండే వారు పవిత్రులలో చేరిరనుటకు ఇదొక స్పష్టమైన సాక్ష్యము. (సవానే ఫజలే ఉమర్ సంపుటి1, పుట 217-219).

వారి జీవితంను గూర్చి ఒక అహ్మదీయేతర పత్రిక కారుడి అభిప్రాయమును చదవండి. ఈ విషయాన్ని ప్రస్తావించుటకు ముందు వారు ఆ పత్రికా కారుడిని గూర్చి ఇలా వ్రాసిరి. " మార్చి 1913లో ఒక అహ్మదీయేతర పత్రికాకారుడు ముహమ్మద్ అస్లం సాహెబ్ అమృతసర్ గారు ఖాదియాన్‌కు వచ్చిరి. కొన్ని రోజులు బస చేసి తిరిగి వెళ్ళిపోయిరి. వారు జమాఅత్‌ను చాలా దగ్గరగా ఆధ్యాయణం చేసిన తరువాత వారు ప్రభావంతులై ఒక అభిప్రాయమును వెల్లడించిరి. వారు హజ్రత్ సాహెబ్జాదా వారిని గూర్చి ఈ విధముగా వ్రాసిరి. హజ్రత్ సాహెబ్జాదా బషీరొద్దిన్ మహమూద్ అహ్మద్ గారిని కలిసి చాలా సంతోషమైనది. సహెబ్జాద గారు చాలా సున్నిత స్వభావులు, నిరాడంబర జీవితమును కొనసాగించువారు. ఉత్సాహవంతులు, చాలా వరకు సమస్యలను అర్థం చేసుకొను వారు. ఇది గాకుండా సాహెబ్జాదా గారితో నేను భారతదేశ భవిష్యత్తును గూర్చి చర్చించుకున్నప్పుడు వారు గతంలో అంతర్జాతీయ స్థాయిలో జరిగిన పరిణామాలను దృష్టియందుంచుకొని వారు తమ అభిప్రాయమును తెల్పినారు. ఆ అభిప్రాయం ఎంతో అమోఘమైనది." ఇది ఖిలాఫత్‌కు పూర్వపు జరిగిన విషయం. 1913లో జరిగింది. హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ అవ్వల్ (రజి) కాలంలో జరిగిన అంశం ఇది. మరల వారిట్లు వ్రాసిరి. " సాహెబ్జాదా సాహెబ్ గారు ఎంతో ప్రేమతో, ఆప్యాయతతో కనీసం ఒక వారం రోజులైన ఖాదియాన్‌లో ఉండమని కోరడమైనది. వారు పదే పదే కోరినప్పటికి నేను వారి కోరికను మన్నించలేక పోయాను. కాని సాహెబ్జాద గారి ఆ దూరదృష్టి, కరుణ స్వభావంను చూసి నేను ధన్యుడనైనాను. సాహెబ్జాదా సాహెబ్ గారి కృషి, నిష్టాపరత, వారి విశాల దృక్పథం, నిరాడంబరత ఎల్లప్పుడు నాకు గుర్తుంటాయి." (సవానే ఫజలే ఉమర్ సంపుటి 1, పుట 324)

బాల్యములో వారి ప్రార్థన ప్రామాణికము ఎట్లుండెను. దీని గురించి వారి బాల్య ఉపాధ్యాయులైన హజ్రత్ ముఫ్తి ముహమ్మద్ సాదిఖ్ (రజి)గారు తమ అభిప్రాయములను వ్యక్త పర్చుతూ తమ పదాలలో ఇలా తెల్పినారు. వారిట్లనిరి. " ఈ భవదీయుడు 1890 చివరిలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బైఅత్ చేసినాడు కావున ఆనాటి నుండి హుజూర్ గారి గృహమునకు ప్రతి రోజు రాకపోకలు కొనసాగిస్తూ ఉండేవాడిని. నేను ధైర్యవంతుడైన హజ్రత్ మిర్జా బషీరొద్దిన్ మహమూద్ అహ్మద్ (రజి) గారిని బాల్యం నుండే వారు ఏ విధముగా మొహమాటంగా ఉండేవారు, ఎంత స్వచ్ఛతతో ఉండేవారు, వారి నిజాయితి, వారికి ధర్మము పట్ల గల ఆసక్తిని ఎప్పటికప్పుడు గమనిస్తూనే ఉన్నాను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ధార్మిక కార్య కలాపాలలో బాల్యం నుండే వీరు ఎంతో ఆసక్తిని చూపేవారు. నమాజ్‌ల కొరకు వీరు పదే పదే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారితో జామి మస్జిద్‌కు వెళ్ళేవారు, జుమ ప్రసంగములు వినేవారు. వారు పది సంవత్సరాల వయస్సులో ఉండగా చోటు చేసుకున్న ఒక విషయం నాకు నేటికి గుర్తున్నది. వారు మస్జిద్ అక్సాలో నమాజ్ కొరకు మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వెంట నిలబడి ఉన్నారు. సజ్దాలో చాలా బాగా ఏడ్చారు. బాల్యం నుండే వారికి అల్లాహ్‌పై అతని ప్రవక్తలపై చాలా ప్రేమాభిమానాలు గౌరవాలు ఉండేవి." (సవానే ఫజలే ఉమర్, సంపుటి 1, పుట 116-117)

వారు మరల రోధించునట్టి మరొక సందర్భము కూడ గలదు. ఆ సందర్భమును విన్నచో పెద్దలు కూడ ఆశ్చర్యమును వ్యక్తపర్చుదురు. ఎలాంటి బాధ లేకున్నను అంతగా రోధించే వ్యక్తిత్వం గల వారిని చూసినచో ఈ బాలునికి ఏమైంది?, రాత్రి వేళ మేల్కొనుచు రాహస్యముగా నమాజ్‌లు చేస్తూ తన పోషకుని సన్నిదిలో కన్నీలు పెట్టుకుంటూ తమ అమాయక కన్నీటితో సజ్దా ప్రదేశాన్ని తడుపుతూ ఉండవలసిన అవసరం ఏమి వచ్చింది?. అని పెద్దలు కూడ ఆశ్చర్యమును వ్యక్తపర్చుదురు.

హజ్రత్ మిర్జా తాహిర్ అహ్మద్ రహ్మాహుల్లాహు తాలా గారు జీవిత చరిత్ర రచించుచున్నప్పుడు ఇలా వ్రాసిరి. ఈ ఆశ్చర్యమునే షేక్ గులాం అహ్మద్ వాఇజ్ రజియల్లాహ్ అనుహు గారి హృదయంలో కల్గినది. వారు ఒక నూతన అహ్మదీయ ముస్లిములు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం హస్తములపై బైఅత్ చేసి ఇస్లాంను స్వీకరించిరి. స్వచ్ఛతలో, విశ్వాసంలో ఎంతటి ప్రగతిని సాధించారనగా వారు ఆరాధనలలో, దుఆలలో ఎంతో గొప్ప స్థాయికి చేరుకొనిరి. వారికి సత్య స్వప్నములు కూడ వచ్చేవి. దైవ సువార్తవాణులు కూడ అందేవి. మహొన్నతులలో వారు కూడ లెక్కించబడుదురు. షేక్ గులాం అహ్మద్ గారు ఇట్లు తెల్పిరి. "నేటి రాత్రి నేను మస్జిద్ ముబారక్‌లో గడపాలని, తద్వారా ఒంటరిగా


ప్రొ॥ ముహమ్మద్ సలీమ్
9949356387
9949146660
Love for All Hatred for None
**మస్రూర్ హొటల్**
**టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.**
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ
**అన్ని కంపెనీల సెల్ రిచార్జ్‌లు చేయబడును.**


| | |
|---|---|
| **ఇమామ్ వాఖ్యములు** | **"ఇస్లాం నిజమైన విజ్ఞానమును ప్రసా దించును. తద్వారా మానవుని నేర జీవితము మృతి చెందును"** **(మల్ఫూజాత్ సంపుటి 4 పుట 344)** |


**దుఆ ఆశించువారు: ముహమ్మద్ నజీర్ అహ్మద్, అమీర్ జిల్లా వరంగల్ (తెలంగాణ)**

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9493113322
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com

REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

Weekly **BADAR** Qadian బదర్ వార పత్రిక ఖాదియాన్

Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516

POSTAL REG NO GDP-38/2017-2019, **Vol. 4. Thursday, 04 APR 2019 Issue No. 14**

MANAGER
NAWAB AHMAD
Tel : +91-1872-224757
Mobile. : +91 94170-20616
e-mail:managerbadrqnd@gmail.com
website:www.akhbarbadarqadian.in
www.alislam.org/badr

**ANNUAL SUBSCRIPTION:Rs.500/- (Per Issue: 9/- ) (WEIGHT: 20-50, grms / issue)**

నా యజమానితో తోచినది యాచించుతానని నిర్ణయించుకొని మస్జిద్‌లో ప్రవేశించితిని. కాని నేను మస్జిద్‌లోకి ప్రవేశించేసరికి ఒక వ్యక్తి సాష్టాంగములో వుండడంను చూచితిని. అతడు ఎంతో దుఃఖముతో దుఆ చేయుచుండెను. అతని ఈ దుఃఖము వలన నేను నమాజ్ చదవలేక పోతిని. ఆ వ్యక్తి దుఆ కూడ నాపై ప్రభావము చూపుచుండెను. అందువలన నేను కూడ దుఆ చేయడం ప్రారంభించాను. ఆ దుఆలో నేను ఓ అల్లాహ్! ఈ వ్యక్తి అడుగుచున్నది ఇతనికి ఇచ్చివేయమని కోరుకున్నాను. తల లైకి లేపినచో ఎవరో చూడాలని నేను ఎదురు చూస్తూ చూస్తూ నిలబడి అలసిపోతిని. వారు నా కన్న ఎంత ముందుగా మస్జిద్‌కు వచ్చారో నేను ఖచ్చితముగా చెప్పలేను. కాని వారు తల పైకి లేపగా వారు హజ్రత్ మియాం మహ్మూద్ అని నేను గుర్తించితిని. నేను అస్సలాము అలైకుమ్ అని చెప్పి చేయి కలిపి అల్లాహ్ తఆలాతో ఏమి అడిగినారని ప్రశ్నించితిని. వారిట్లనిరి. నా కనుల ముందు ఇస్లాంను బ్రతికించి నాకు చూపమని నేనడిగితిని. అని చెప్పి వారు లోనికి వెళ్లిపోయిరి. ఈ చిన్న వయసులోనే ఇస్లాం విజయ దినమును చూచుటకు వారి హృదయములో ఇంత వ్యాకులత యున్నందునే అది ఫలములు అందించసాగెను. కావున అల్లాహ్ తఆలా వారికి యవ్వనములోనే ఖిలాఫత్ బాధ్యతను అప్పగించెను. (సవానే ఫజలే ఉమర్ (రజి) సంపుటి 1, పుట 151).

హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాని రజి. తష్‌హీజుల్ అజ్‌హాన్‌లో తమ ఒక దుఆను వ్రాసిరి. దీనిని వారు 1909 సం॥లో వ్రాసిరి. వారు ఈ దుఆకు ముందు రమజాన్ మాసపు శుభములను గూర్చి వివరించిన తరువాత ఇలా వ్రాసిరి. " నేను తష్‌హీజుల్ అజ్‌హాన్ కొరకు నా డెస్క్‌లో ఒక వ్యాసమును వేదుకుచుండగా నాకు ఒక కాగితపు ముక్క దొరికింది. అందులో నేను గత సంవత్సరము రమజాన్ మాసంలో చేసిన ఒక దుఆ గలదు. ఈ దుఆ చేయాలని, ఆ తరువాత నా జమాఅత్ సభ్యులతో కూడ ఈ దుఆను చేయించాలని నాలో ఒక గట్టి ఆకాంక్ష కల్గినది. ఎవరి దుఆ ఆమోదించ బడుతుందో, ఏ సమయంలో దేవుని అనుగ్రహం మన జమాఅత్‌పైన ఒక ప్రత్యేక రూపంలో అవతరిస్తుందో ఎవరికి తెలుసు. నేను నా మనస్సలో గల బాధను మీకు తెలియజేయుటకు ఆ దుఆను ఇక్కడ వ్రాస్తున్నాను. ఫలితముగా ఏ ఒక్క స్వచ్ఛ స్వభావుని మనస్సులోనైన ఉత్తేజం ఉప్పొంగునని, వారు తమ సంరక్షకుని ఆస్థానంలో తన కోసం తమ జమాఅత్ సభ్యుల కోసం మనస్ఫూర్తిగా దుఆ చేయుదురని ఆశిస్తున్నాను. ఇదే నా అసలు ఉద్దేశం. ఆ దుఆ ఈవిధముగా గలదు.

ఓ నా యజమాని, సర్వాధికారైన దైవమా!, నా ప్రిమమైన నాయకుడా, నా మార్గదర్శకుడా!, ఓ భూమ్యాకాశముల సృష్టికర్త! ఆదమ్ నుండి హజ్రత్ ఈసా వరకు లక్షల మంది సన్మార్గం చూపువారిని, కోట్లాది మంది మార్గదర్శకులను ఈ భూమండలంపైకి పంపిన ఓదైవమా!, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వంటి ఒక గొప్ప ఆదర్శవంతమైన సందేశహరుడిని అవతరింపజేసిన ఉన్నత, గొప్పస్థాయి గలవాడా! మసీహ్ వంటి ఒక మార్గదర్శకుడిని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం దాసులలో అవతరింపజేసిన ఓ కరుణామయుడా!, ఓ తేజస్సును సృష్టించు వాడా!, ఓ అంధాకారమును అంతం చేయువాడా!, నీ ఆస్థానములో , కేవలం నీ ఆస్థానంలోనే నాలాంటి దీన దాసుడు మోకరిల్లును. నా ఆర్తనాదాలను ఆలకించుము, మరియు స్వీకరించుము అని వేడుకొనును. ఎందుకనగా నీ వాగ్దానాలే నాకు ధైర్యాన్ని చేకూర్చాయి. నీ ముందే కొన్నింటిని యాచించాలని ప్రోత్సహించాయి. నాకు ఉనికే లేకున్నను నీవు కల్పించావు. నాకంటూ రూపం లేకున్నను నీవే రూపాన్నిచ్చావు. నా మనుగడ కోసం కోట్లాది కారకాలను సమకూర్చావు. నా మంచి చెడులను చూసుకోవడం కోసం, నా అవసరాలను గూర్చి నేను తెలుసుకోవడానికి ముందే నాకోసం నీవు కోట్లాది మానవులను సృష్టించావు. నా కోసం బాధపడే మనషులను సృష్టించావు. ఆ తరువాత నాకు ఉన్నత స్థాయిని అందించావు. నా కొరకు సంపదను వృద్ధి చేశావు. ఓనా ప్రాణమా!, ఓ నా ప్రాణమా!, ఆదమ్‌ను నా తండ్రివి కమ్మని, హవ్వాను నా తల్లివి కమ్మని నీవే ఆదేశించావు. నీ ఆస్థానంలో గౌరవించబడే నీ దాసులలో నుండి ఒక దాసుడిని కేవలం నాలాంటి అర్థరహితుడి, అవివేకుడి, అజ్ఞాన మానవుడి కొరకు నీ ఆస్థానములో సిఫారిస్సు చేయుటకు, నా దయను నా వరకు అందించుటకు ఏర్పాటు చేసినావు. నేను పాపత్ముడిని నీవే నా పాపాలను కప్పి పుచ్చావు. నేను దోషిని నీవు నన్ను క్షమించావు. అన్ని కష్టాలలో, దు:ఖాలలో నీవు నాకు తోడుగా నిలిచావు. నేను ఆపదలో చిక్కుకున్న ప్రతిసారి నీవే నాకు సహాయమును అందించావు. నేను మార్గభ్రష్టత్వపు మార్గం వైపు మరలుచుండగా నీవే నా హస్తమును పట్టుకున్నావు. నేను అల్లరి చేసినప్పటికి నీవు మన్నించావు. నేను దూరంగా వెళ్ళినప్పటికి నీవు నాకు దగ్గరికి వచ్చావు. నేను నీ పేరును కూడ మరిచిపోయాను, కాని నీవు నన్ను గుర్తు పెట్టుకున్నావు. నా తల్లి దండ్రులు, బంధువు మిత్రులు, స్నేహితులు కష్టాల కడలిలో ఒంటిరిగా వదిలినప్పుడు నీవే నీ అద్భుత శక్తిని ప్రదర్శిస్తూ నాకు సహకరించావు. నేను బాధపడు చుండగా నీవే నన్ను నవ్వించావు. నేను మనోధైర్యమును కోల్పోయినప్పుడు నీవే నాకు మనోధైర్యమును నింపినావు. నేను ఏడుస్తుండగా నీవే నన్ను ఓదార్చావు. నీ ఎడబాటుతో ఎవరైన ఆందోళన చెందుతారు, కాని నీవే నాకు నీ రూపాన్ని చూపించావు. నీవు నాతో వాగ్దానము చేశావు. వాటిని నెరవేర్చావు. ఏనాడు కూడ నీవు నా వాగ్దానాలను నెరవేర్చుటలో అలసత్వం ప్రదర్శించలేదు. నేను కూడ నాతో వాగ్దానములు చేశాను, కాని వాటిని నెరవేర్చలేదు. అయినా కూడ నీవు వాటిని పట్టించుకోలేదు. నాకన్న పెద్ద పాపాత్ముడు మరొకరు ఉన్నారని నేను భావించడం లేదు. నాలాంటి పాపాత్మునిపై నీవు చూపిన కరుణను మించి ఇతరులపై కరుణను చూపినట్లు నేను ఎక్కడ చూడలేదు. నీలాంటి ప్రేమ స్వభావుడు మరెవరు ఉండరు." అల్లాహ్ తాలాను ఉద్దేశించి ఇలా అనిరి. " నీలాంటి ప్రేమ స్వభావుడు మరెవరు ఉండరు. నేను నీ ఆస్థానంలో చేరి అర్జించి, వేడుకొనిన ప్రతిసారి నీవు నా పిలుపును ఆలకించి, స్వీకరించావు. నీవు నా ఆవేధ భరిత దుఆను రద్దు చేసినట్లు నేను ఎన్నడు చూడలేదు. కావున ఓ అల్లాహ్! నేను అతి వినయముతో, బాధాతప్త హృదయముతో, నిజమైన వ్యాకులతతో నీ ఆస్థానములో సాష్టాంగము అగుచు ఇట్లు వేడుకొంటున్నాను. నా దుఆను విని నా కోరికను పూర్తి చేయుము. ఓ నా పవిత్రమైన అల్లాహ్! నా జాతి నాశనమగుచున్నది, దానిని రక్షించుము. తమ హృదయములను, మనసులను పవిత్రముగా చేసుకోక, నీ ప్రేమలో లీనము కాని వారు అహ్మదీయుల నబడినను వారితో నాకేమి సంబంధము. కావున ఓ నా పోషకుడా! తమ గుణములు దయామయుడు, పరమకారుణ్యమూర్తిని ఉద్రేకింపజేసి వారిని పవిత్రులగా చేయుము. అనుచరుల వంటి ఉత్సాహము, ఉద్రేకము వారిలో పుట్టించుము. వారు నీ ధర్మము కొరకు కలత చెందేటట్లు చేయుము. వారి కర్మలు వారి మాటల కంటే ఎక్కువ గొప్పగా, పవిత్రముగా కావలెను. వారు నీ ప్రియమైన ముఖము కొరకు త్యాగములు సమర్పింతురు గాక! నబీ కరీం కొరకు త్యాగమగుదురు గాక! నీ మసీహ్ దుఆలు వారి పక్షమున పూర్తి అగుగాక! వారి పవిత్రమైన, స్వచ్ఛమైన బోధన వారి హృదయములో నాటుకుపోవును గాక! ఓ నా అల్లాహ్! వారిని అన్ని రకాల బాధలు, ఇబ్బందుల నుండి రక్షించుము. విభిన్న రకాల ఆపదల నుండి వారిని రక్షించుము. వారిలో గొప్ప గొప్ప సత్యవంతులను పుట్టించుము. నీవు ఇష్టపడిన జాతిగా వారు మారుదురు గాక! నీవు తన కొరకు ప్రత్యేకించుకున్న ....జాతిగా వీరు సిద్ధమగుదురు గాక! షైతాన్ పట్టు నుండి వీరు దూరముందురు గాక! వారిపై సదా దేవదూతలు అవతరించుదురుగాక! ఈ జాతిని ధార్మికముగా, ప్రాపంచికముగా శుభ సూచికమయగా మార్చుము. ఆమీన్ సుమ్మ ఆమీన్ యా రబ్బుల్ ఆలమీన్. (సవానే ఫజలే ఉమర్ సంపుటి 1, పుట 309-312)

నేను తెల్పినట్లుగా ఇది 1909నాటి దుఆ. హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ అవ్వల్ రజియల్లాహు అనుహు ఖిలాఫత్ కాలంలో వారికి 20 సంవత్సరాల వయస్సు మాత్రమే ఉండెను. ఆ వయస్సులో కూడ వారికి ధర్మము పట్ల, వారి జాతి వారిపట్ల ఒక ఆవేధన ఉండేది. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ధర్మమును వ్యాపింపజేయునట్టి, మరియు వారి స్వచ్ఛమైన దాసుడు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం లక్ష్యమును నేరవేర్చుటకు రాత్రింభవళ్ళను ఏకం చేసి తమ వాగ్దాలన్నింటిని నెరవేర్చి అల్లాహ్ సన్నిదికి తిరిగి చేరుకున్న వారి ఆత్మపై అల్లాహ్ తఆలా వేలాది కరుణలు కురిపించుగాక! వారు చేసిన ఈ బాధతప్త దుఆను అర్థము చేసుకొని, దుఆ చేయు భాగ్యమును, అహ్మదీ అయిన ఉద్దేశమును పూర్తి చేయుటకు అల్లాహ్ తఆలా మనందరిని అనుగ్రహించుగాక!. (ఆమీన్).

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz